విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

సోమవారం 28 అక్టోబరు 2024 8 పేజీలు

మహిళలకు రక్షణ కల్పించాలి

మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవాని

విశాలాంధ్ర-విజయవాడ: డెబ్బై ఎనిమిదేళ్ల స్వతంత్ర భారతావనిలో విద్యార్థినులకు, మహిళలకు రక్షణ కరువైందని, మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలను సక్రమంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని, నేరాల అదుపుకు పటిష్ట వంతమైన చర్యలు తీసుకుంటామని చెప్పిన మాటలు ఆచరణ లో కనుచూపు మేరలో కనిపించడం లేదని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాయకులు తీవ్ర ధ్వజమెత్తారు. మహిళా సమాఖ్య, విద్యార్థి సమాఖ్య అధ్వర్యంలో ఆదివారం విజయవాడ సింగ్‌నగర్‌లోని విద్యార్థినులు హాస్టల్‌లో "నేటి సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు- ప్రభుత్వ వైఫల్యం- పరిష్కార చర్యలు" అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయి కుమార్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవాని విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలు అన్నిరంగాలలో రాణిస్తున్నా వారి మీద జరుగుతున్న అఘాయుత్యాలు అత్యాచారాలు, దాడులు హింస వారి పురోభివృద్ధికి ప్రతిబంధకాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నారులు విద్యార్థినులపై అఘాయిత్యాలుకు అంతేలేదన్నారు. ఇంటా బయటా రక్షణ కరువైందని, బడికి, గుడికి, పనికి వెళ్లిన తమ బిడ్డ ఎటువంటి స్థితిలో మిగతా 2 లో ...

సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు...

నష్ట పరిహారం చెల్లించండి

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు కోర్టు తీర్పులు ప్రకారం న్యాయంగా రావలసిన బకాయిలు యాజమాన్యం చెల్లించాలని లేదా సిమెంట్ ఫ్యాక్టరీ భూములు కార్మికులకు అప్పగించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావాల్సిన బకాయిల కోసం ఫ్యాక్టరీ భూముల్లో జెండాలు పాతారు. అంతకుముందు వందలాది మంది కార్మిక కుటుంబాలు పిల్లాపాపలతో సహా యూనియన్ కార్యాలయం నుంచి భూముల్లోకి భారీ ప్రదర్శనగా తరలి వచ్చారు. తమ వెంట తెచ్చుకున్న బొంగులతో గుడిసెలు వేసుకున్నారు. కోర్టు తీర్పు ప్రకారం యాజమాన్యం తమకు నష్టపరిహారం ఇవ్వాలని, లేదా తమకు రావలసిన సొమ్ముకు తగిన భూమైన ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కూరపాటి స్టీవెన్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ 1983లో ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ గురైన సంగతిని గుర్తు చేశారు. దశాబ్దాలు గడిచిన ప్రభుత్వం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు న్యాయం చేయటం లేదని మిగతా 2 లో ...

ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని

ఘనంగా నిర్వహించాలి

ఏఐటీయూసీ సీనియర్ నాయకులు సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: దేశ వ్యాప్తంగా 104 సంవత్సరాలుగా కార్మిక వర్గానికి అండగా వారిహక్కుల సాధన కోసం వీరోచితమైన కార్మికోద్యమాలను నిర్వహించి ఎన్నో విజయవాలు సాధించిన ఘన కలిగిన ఏఐటీయూసీ 105 వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్క రించుకుని ఈ నెల 31వ తేదిన ఏఐటీయూసీ అను బంధ కార్మిక సంఘాలన్నీ వాడవాడలా నిర్వహించాలని ఏఐటీయూసీ సీనియర్ నాయకులు సీహెచ్. కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలో ఏఐటీ యూసీ మైలవరం నియోజకవర్గ అధ్యక్షుడు జి.రాము అధ్యక్షతన జరిగిన ఏఐటీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మిగతా 2 లో ...

అనధికార లే అవుట్లపై ఉక్కుపాదం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో అనధికార వెంచర్లు, లే అవుట్స్ ఉండడానికి వీలు లేదని, అటువంటి వాటిపై స్పెషల్ డ్రైవ్ చేపట్టి తొలగిస్తామని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టంచేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులు ఆర్‌టీఓ కార్యాలయం రోడ్, సీతయ్య డొంక రోడ్లలోని అనధికార లే అవుట్స్‌లో ఏర్పాటు చేసిన హద్దు రాళ్లు, బోర్డ్‌లు, రోడ్లను మూడు జేసీబీలతో పూర్తి స్థాయిలో తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగర పరిధిలో దరఖాస్తు చేసిన లే అవుట్స్‌కి నిర్దేశిత గడువులోగా తగిన అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. అనధికార వెంచర్లలో ప్లాట్‌లు కొనుగోలు చేస్తే భవిష్యత్‌లో జీఎంసీ నుంచి అభివృద్ధి పనులు చేపట్టడానికి వీలుకావడం లేదని, ఫలితంగా మౌలిక వసతులు లేక ప్లాట్‌ల కొనుగోలుదార్లు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. ఇప్పటికే పలువురు ప్రజాప్రతిని ధులు, ప్రజల నుంచి ల్యాండ్ టైటిల్ వివాదాలపై పలు ఫిర్యాదులు అందాయన్నారు. నగరపాలక సంస్థ నుంచి లే అవుట్స్ అనుమతి పొందిన మిగతా 2 లో ...

తవ్వారు.. వదిలేశారు

- అధ్వానంగా తమ్మిన కనకమ్మ వీధి రోడ్డు
- పన్నుల వసూలుపై చూపే శ్రద్ధ.. రోడ్ల నిర్మాణం పై పెట్టండి
- సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): పశ్చిమ నియోజకవర్గంలోని 46, 47 డివిజన్ల కొండ ప్రాంత ప్రజలకు అనుసంధానంగా ఉన్న తమ్మిన కనకమ్మ వీధి రహదారి నిర్మాణ పనులు తక్షణమే పూర్తి చేయాలని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏడాది కిందట తవ్వి వదిలేసిన తమ్మిన కనకమ్మ వీధి రహదారిని సీపీఐ స్థానిక నాయకులతో మిగతా 2 లో ...

నత్తనడకన రోడ్డు పనులు

17 నెలలు కావస్తున్నా ప్రారంభం కాని వైనం

తలనొప్పిగా మారిన భూసేకరణ.. పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం పోర్టుకు అనుసంధానంగా నిర్మాణం కావలసిన రోడ్డు మరియు రైలు రహదారి పనులు నత్త నడకన సాగుతున్నాయి. పోర్టుకు శంకుస్థాపన చేసి 17 నెలలు గడుస్తున్నా రహదారి నిర్మాణం పనులు ప్రారంభం కాలేదు. పోర్టుకు అనుసంధానంగా రోడ్ కం రైల్ రహదారికి మచిలీపట్నం పెడన మార్గంలో హర్ష కాలేజి వద్ద నుండి పోతేపల్లి, పోతిరెడ్డిపాలెం, గోపవానిపాలెం, కరగ్రహారం, చిలకలపూడి మీదుగా మార్గం ఖరారైంది. ఇందుకు నాలుగు గ్రామాలకు చెందిన 244 మంది రైతుల నుండి 121.92 ఎకరాలు సేకరించేందుకు నిర్ణయించారు. వారిలో 180 మందికి చెందిన 98 ఎకరాలకు రూ.44.5 కోట్లు చెల్లించారు. బేసిక్ దరను ఎకరాకు రూ. 22 లక్షలుగా నిర్ణయించి ఇందుకు నష్టపరిహారంగా రెండున్నర రెట్లు చేసి రూ. 55 లక్షలను, ఆడిషనల్ వాల్యూగా మరో రెండు లక్షలరూపాలను కలిపి మొత్తం ఎకరాకు మిగతా 2 లో ...

రోడ్డు నిర్మాణానికి కేటాయించిన స్థలం

(మొదటి పేజీ తరువాయి)

మహిళలకు రక్షణ కల్పించాలి

తమ ఇంటికి తిరిగి వస్తుందో అని తల్లితండ్రులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఎదురు చూసే పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. "భేటీ బచావో, భేటీ పడావో" అని ఊకదంపుడు ఉపన్యాసాలుతో ఊదర గొడుతున్న పాలకులు బిడ్డ రక్షణకు బిడ్డ చదువు తీసుకుంటున్న చర్యలు నీటి మీద రాతల్లాగా వున్నాయని ధ్వజమెత్తారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల పక్షాన ఉద్యమించే ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వాన్ని అప్రమత్తం చేయాలనే దిశగా సమాజ హితవు కోరేవారందరు కలిసి పోరాటం చేయాలన్నారు. మహిళల రక్షణ, భద్రత కోసం నిర్భయ, పోక్సో లాంటి చట్టాలనేకం చేసినా వాటి సక్రమ అమలుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. నేరాల అదుపుకు, నేరాల పునరావృతం కాకుండా నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోకపోగా దోషులకు కొమ్ముకాస్తూ, శిక్షలను తగ్గిస్తూ జైలు నుండి విడుదల చేస్తూ పూల దండలతో డప్పు వాయిద్యాలతో స్వాగతం పలుకుతూ సన్మానం చేసే విష సంస్కృతినీ దేశంలో అమలు చేస్తున్న తీరు న్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేసినట్లు తేటతెల్లమవుతుందన్నారు. విద్యార్థినులపై జరిగే దాడులను అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముందు వ్యవస్థలోని లోపాలను సరి చేయాలని సూచించారు. ప్రతి కాలేజీలో, హాస్టల్ లో గ్రీవెన్ సెల్లు ఏర్పాటు చేయాలని, మహిళా రక్షణ భద్రత చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, బాధితులు ఇచ్చిన పిర్యాదు పై తక్షణ చర్యలు తీసుకోవాలని, విచారణ త్వరిత గతిన జరిగి దోషులకు కఠిన శిక్ష లు పడేలా చూడాలని, యువతను పెడదోవ పట్టించే మందు మాదక ద్రవ్యాలు నియంత్రణకు పూనుకోవాలని, సైబర్ , వెబ్సైట్లలో విచ్చలవిడిగా ప్రసారమవుతున్న అశ్లీల చిత్రాలు ఫోనోగ్రఫీ లాంటివి నియంత్రించే చర్యలు తీసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా సమాఖ్య కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ ఏఐఎస్ఎఫ్ నాయకులు కార్తీక్, సురేష్, ప్రవళిక, లక్ష్మీ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు...

నష్ట పరిహారం చెల్లించండి

విమర్శించారు. యాజమాన్యం కూడా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు 43 కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కోర్టు తీర్పు ఇచ్చిన యాజమాన్యం అమలు జరపకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ప్రస్తుతం సిమెంట్ ఫ్యాక్టరీ భూములు రూ.2వేల కోట్ల విలువ చేస్తాయని చెప్పారు. అందులో న్యాయంగా కార్మికులకు రావాల్సిన వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రస్తుతం ఇక్కడే నివాసం ఉంటున్నారని, ఆయన జోక్యం చేసుకొని వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. ప్రభుత్వాలు కూడా సమస్య పరిష్కారం కోసం ముందుకు రాకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ లాక్ అవుట్ గురి అయ్యేనాటికి 33 మంది కార్మికులు పనిచేస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు అర్ధాంతో 178 మంది చనిపోయారని వెల్లడించారు. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరారు. యాజమాన్యం, ప్రభుత్వాలు, పట్టించుకోకపోవడంం కార్మికులు ప్రత్యక్ష కార్యాచరణకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం తనకున్న అధికారాలను ఉపయోగించి ఇప్పటికైనా కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 30 ఏళ్ల పైబడి కార్మికుల చేస్తున్నపోరాటం కీలకమైన దశకు చేరుకుందని చెప్పారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కార్మికులు భూముల్లోనే ఇల్లు వేసుకొని ఉండాలని పిలుపునిచ్చారు. సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతిస్తుందని చెప్పారు. నష్టపరిహారమైన ఇవ్వాలి, భూములైన ఇవ్వాలి, తేల్చుకునేదాకా కార్మికులు భూముల నుండి కదల వద్దని చెప్పారు. సీపీఐ ఎంఎల్ నాయకులు స్వామి మాట్లాడుతూ పాలక పార్టీల యజమానుల పక్షమా-కార్మికుల పక్షమా తేలే సమయం ఆసన్నమైందన్నారు. ఇంతకాలం కార్మికులు చేసిన పోరాటం చారిత్రాత్మకమైందని అభివర్ణించారు. సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల పోరాటానికి తమ పూర్తి అండదండలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, జాలాది జాన్ బాబు, యూ.శివ, కాశీం, బాషా, సిపిఎం నాయకులు వై నేతాజీ, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి. బూరగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, దొంత రెడ్డి శ్రీనివాస్ కుమారి, కొట్టే కరుణాకర్, రావు, ఎం శ్రీనివాస్ రెడ్డి, ఎంఎల్ నాయకులు ఉల్లిగడ్డ నాగేశ్వరరావు, కూరపాటి కోటేశ్వరరావు, ఐఎఫ్టియు నాయకులు చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ పోరాట సంఘటనలను వివరించారు. త్యాగపూరితమైన సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోదీ ప్రభుత్వ నియంత పాలన ఎండగట్టే విధంగా వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జి.సురేష్, షేక్.సుభానీ, టి.సుబ్బారావు, జి.శ్రీనివాసరావు, టి.బాబూరావు, నాగ రాజు, జమలయ్య, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు. యూనియన్ లకు చెందిన నాయకులు, ముఖ్య కార్యకర్తలు హాజరయ్యారు.

కట్టా హేమసుందరరావుకు పుత్రవియోగం

సీపీఐ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-మచిలీపట్నం : చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కట్టా హేమసుందరరావు కుమారుడైన శంకర్రావు (43) ఈ నెల 25న అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం పెడనలోని ఆయన స్వగ్రామానికి సీపీఐ నాయకులు వెళ్లి పరామర్శించారు. కుమారుడి మృతికి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనకు మనోధైర్యాన్ని కోల్పోవద్దని అన్నారు. శంకర్రావుకి భార్య ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

కట్టా హేమసుందరరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సీపీఐ నాయకులు

శంకర్రావు (ఫైల్)

ఆయన్ను పరామర్శించిన వారిలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మోదుమూడి రామారావు, పెడన కార్యదర్శి తుమ్మ చిన్నకొండయ్య, నాయకులు బండి అరుణ ప్రసాద్, భూసం బాలసుబ్రమణ్యం, కూర్మ విశ్వేశ్వరరావు, బల్ల మల్లికార్జునరావు, మహిళా సమైక్య నాయకురాలు బల్ల జ్ఞాన ప్రసూనాంబ, చిట్టిబోయిన శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

నత్తనడకన రోడ్డు పనులు

భూసేకరణలో భాగంగా ఇప్పటికి 82 శాతం పూర్తయినా మిగిలిన 18 శాతం భూములను సేకరించడం అధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. కోర్టు కేసులు, సర్వే నంబర్లో తేడాలు, కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు, పరిహారం తక్కువ ఇస్తున్నారనే కారణాలతో రైతులు తమ భూములను ఇవ్వడానికి ఇష్టపడడం లేదు భూసేకరణకు మూడు అవార్డులు పాస్ చేశారు. గోపువానిపాలెం, కరఅగ్రహారం, పోతేపల్లి, చిలకలపూడి గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించి 2023 ఫిబ్రవరి 21న 1 అవార్డు, పోతేపల్లి గ్రామానికి చెందిన రైతుల నుంచి భూములను సేకరించేందుకు 2023 ఆగస్టు 8న 2 అవార్డు, పోతేపల్లి భూముల విషయంలో 2023 డిసెంబరు 20న 3 అవార్డు పాస్ చేశారు. కొందరు రైతులు నష్టపరిహారం ఎకరాకు కోటి రూపాయలు కావాలని భీష్మించుకొని కూర్చున్నారు. అధికారులు నష్టపరిహారం తీసుకోవాలని ఎన్నిసార్లు కోరినా సంబంధిత రైతులు స్పందించడం లేదు.

వీటిని అధిగమించాలి...

పోర్టుకు అనుబంధంగా రోడ్ కం రైల్ రహదారి నిర్మాణ వ్యయం ఎక్కువగా ఉండడంతో దీన్ని జాతీయ రహదారుల సంస్థకు అప్పగించేందుకు ఉన్నత స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారుల సంస్థ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టేందుకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు అధికారులు చెప్పారు. రోడ్డు కం రైలు రహదారి భూముల కోర్టు సమస్యల పరిష్కారానికి విజయవాడలో ట్రిబ్యునల్ ఏర్పాటైంది. రైతులు తమ సమస్యలను ట్రిబ్యునల్లో వినిపించుకోవచ్చని తెలిపారు. డిసెంబరులో భూములు స్వాధీనం చేసుకుని రహదారి నిర్మాణం ప్రారంభించాలి. దీనిపై అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలి.

విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గన్నవరం : సీఎం నారా చంద్రబాబునాయుడుపై వైకాపా నేత వి. విజయసాయిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడంపై గన్నవరం నియోజకవర్గ తెలుగుయువత నాయకులు భగ్గుమన్నారు. ఆదివారం

గన్నవరం పోలీసుస్టేషన్లో విజయసాయిరెడ్డి మరోసారి ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని శాంతిభద్రతలు కాపాడాలని తెలుగుయువత నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు పరుచూరి నరేష్, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి కొసరాజు సాయి, గన్నవరం నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు తాటిపాముల నాగయ్య, గన్నవరం నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ తదితరులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ విజయసాయిరెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

వైసీపీ బలోపేతానికి కృషి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : జగనన్నని సీఎం చేసుకోవడం లక్ష్యంగా సోషల్ మీడియా సైనికులు పనిచేయాలని, రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సిపి సోషల్ మీడియాదే కీలక పాత్ర



అని వైసీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న విజ్ఞాన్ స్కూల్లో ఆదివారం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర వైసీపీ సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పడిగపాటి చైతన్య రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ సోషల్ మీడియా సైనికులు పాత్ర మరవలేనిదని, నేడు రాష్ట్రంలో టిడిపి దుష్ట చతుష్టయం,పచ్చ మీడియా దుష్ప్రచారాన్ని వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా సభ్యులే తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నీసా - ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపూడి గాంధీ, వత్సవాయి జడ్పిటిసి ఏసుపోగు దేవమని, జగ్గయ్యపేటలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, మాజీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామీలు, మాజీ సొసైటీ అధ్యక్షులు చింతకుంట్ల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనధికార లే అవుట్లపై ఉక్కుపాదం

ప్లాట్ విక్రయదారులు లే అవుట్స్ అనుమతి వివరాలతో సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్లాట్ కొనుగోలుదారులు ముందుగానే సదరు లే అవుట్స్కు నగరపాలక సంస్థ అనుమతులు ఉన్నది లేనిదీ పూర్తి వివరాలు తెలుసుకొని కొనుగోలు చేయాలన్నారు. అనధికార లే అవుట్స్ల రిజిస్ట్రేషన్ నిలుపుదలపై డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ వారికి లేఖ పంపుతామన్నారు. నగర పరిధిలో గుర్తించిన 40 అనధికార లే అవుట్స్కు ఇప్పటికే నోటీసులు జారీ చేసామని, ఆదివారం నుంచి స్పెషల్ డ్రైవ్ మోడ్లో తొలగించడానికి పట్టణ ప్రణాళిక అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సదరు లే అవుట్స్లో చేపట్టిన రోడ్లు, హద్దు రాళ్లను తొలగిస్తామని, కనుక ఆయా లే అవుట్స్ యజమానులు తప్పనిసరిగా జీఎంసీ నుంచి తగిన అనుమతులు తీసుకోవాలని స్పష్టంచేశారు.

తవ్వారు.. వదిలేశారు

కలిసి ఆదివారం జి.కోటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజనులోని తమ్మిన కనకమ్మ వీధి రహదారిని ఏడాది కిందట తవ్వ వదిలేశారని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్య పెట్టేందుకు కొంత మట్టి వేసి పనులు చేస్తున్నట్లు హడావుడి చేశారని చెప్పారు. ఆ తర్వాత మళ్లీ ఈ రోడ్డు ను నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ రహదారి కొండ పైన నివసించేవారికి, దిగువన తమ్మన పోతరాజు రహదారికి వెళ్లేవారికి అనుసంధానంగా ఉంటుందన్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్డు తవ్వి వదిలేయడం వల్ల తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురై తీవ్రంగా గాయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ అధికారులు పన్నుల వసూలుపై చూపే శ్రద్ధ.. తవ్వి వదిలేసిన రోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనులపై పెట్టాలని కోటేశ్వరరావు సూచించారు. తక్షణమే ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయాలని, లేకపోతే స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఆర్. యాకోబు, డీవీ రమణబాబు, ఎస్ కే నజీర్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవాచారికి కళాపీఠం వార్షిక పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: సంగీత సాహిత్య కళానిధి, గానకళా ప్రపూర్ణ, హరికథా చూడామణి, అష్టావధాని శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల శతజయంతి సంగీత, సాహిత్య, సన్మానోత్సవములు కృష్ణమాచార్య కళాపీఠం ఐదు రోజులు శ్రీ శివరామకృష్ణక్షేత్ర శ్రవణ సదన వేదిక(రామకోటి)పై నిర్వహించింది. ప్రసిద్ధ గాత్ర సంగీత విద్వాంసులు హైదరాబాదు సోదరులలో ఒకరైన రాఘవాచారి కి కృష్ణమాచార్యుల వారి శతజయంతి సంగీత సాహిత్య సమ్మానోత్సవములలో ఐదవ రోజు ఆదివారం సాయంత్రం కళా పీఠం వార్షిక పురస్కార ప్రదానం చేసింది. సుప్రసిద్ధ మృదంగ విద్వాంసులు, కీర్తి, ధనం వంటి ఎటువంటి వాటిపై ఫలాపేక్ష లేకుండా విద్వత్తుతోపాటు మంచితనానికి నిలువెత్తు రూపంగా కనిపించే పద్మశ్రీ డాక్టర్ ఎల్లా వేంకటేశ్వరరావు సత్కారకర్తగా వ్యవహరించారు. వేదికపై కళాపీఠం అధ్యక్ష కార్యదర్శులు ఎన్ సి హెచ్ బుచ్చాయాచార్యులు, రంగనాయకి, ఎన్ సి హెచ్ శ్రీరామ చక్రవర్తి, టికెవి రామానుజాచార్యులు తదితరులు పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు కృష్ణమాచార్యుల వారి శిష్యప్రశిష్యులు కృష్ణమాచార్యుల వారి రచనలు, పలువురు వాగ్గేయకారుల రచనలతో కూడిన కీర్తనలను, సంకీర్తనలను గానం చేసి గురువు, పరమ గురువర్యులకు సంగీత గాన, వాద్య నీరాజనాలర్పించారు.

కారు-టిప్పరు ఢీ : ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలంలోని పరిటాలలో దొనబండ వద్ద హైదరాబాద్ వైపు నుండి విజయవాడ వెళ్తున్న ఇన్నోవా కారును దొనబండ క్రషర్‌రోడ్డులో నుండి వస్తున్న టిప్పర్ వెనుక నుండి ఢీకొనగా కారులో ఉన్న కనుమూరి శివరావు తండ్రి అర్జునరావు, మరొకరికి అతనికి గాయాలయ్యాయి. వారిని 103 లో విజయవాడ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైకు ఢీకొని ఒకరి మృతి

విశాలాంధ్ర-పమిడిముక్కల: గోపువాని పాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో శాయిపురంకి చెందిన కృత్తివెంటి శ్రీనివాస రావు (51) మృతి చెందినట్లు ఎస్ఐ బి.శ్రీను తెలిపారు. శనివారం రాత్రి గోపువానిపాలెం వద్ద శ్రీనివాసరావు రోడ్డు దాటుతుండగా మచిలీపట్నం వైపు బైకుపై వెళ్తున్న ఇద్దరు వేగంగా శ్రీనివాసరావుని ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుడు వల్లూరు పాలెం లో చిన్న ఉద్యోగం ముగించుకుని శాయిపురం వెళ్తుండగా ప్రమాదం జరిగిందని గుడ్లవల్లేరుకి చెందిన బైకు చోదకులుకి తీవ్ర గాయాలు కాగా విజయవాడ ప్రభుత్వ వైద్యశాల లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు.

బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి : సీఐ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ పి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఆదివారం బాణా సంచా దుకాణాలు ఏర్పాటు చేసే బాలుర హైస్కూల్ క్రీడా మైదానాన్ని సంబందిట అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసినా, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసినా, విక్రయాలు జరిపినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా తయారీ, విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరూ దుకాణాలు ఏర్పాటు చేయవద్దని అన్నారు.

గన్నవరం డిపో నుండి పంచారామాలుకు ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-గన్నవరం : నవంబర్ 2 వ తేదీ నుండి ప్రారంభమవుతున్న "కార్తీక మాసంలో" ప్రతీ ఆదివారం మరియు సోమవారం రోజులలో గన్నవరం డిపో నుండి ఒకే రోజు పంచారామాలు దర్శించడానికి ప్రత్యేక బస్సులు ఉంటాయని డిపో మేనేజర్ తెలిపారు. తెల్లవారు ఝామున 03.00 గంటలకు గన్నవరంలో బయలు దేరి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటలలోని శైవ క్షేత్రాల్లోని పరమేశ్వరుని దర్శించుకొని అదే రోజు రాత్రికి గన్నవరం చేరుతాయని తెలిపారు. అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం ఉందని తెలిపారు.

శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

shubham

కార్పొరేట్ కార్యాలయం: 425, ఉద్యోగ్ విహార్, ఫేజ్-4, గుర్గావ్-122015 (హర్యానా)
ఫోన్: 0124-4212530/31/32, ఇ-మెయిల్: customercare@shubham.co, వెబ్‌సైట్: www.shubham.co

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకమీదట 'చట్టం'గా పిలువబడునది) యొక్క సెక్షన్ 13(2) కింద నోటీసు

రిజిష్టర్డ్ కార్యాలయం 608-609, 6వ అంతస్తు, బ్లాక్-సి, అన్సాల్ ఇంపెరియల్ టవర్, కమ్యూనిటీ సెంటర్, నరైనా విహార్, న్యూఢిల్లీ-110028 నందు కలిగియున్న సెక్యూర్డ్ క్రెడిటార్ శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట 'ఎస్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్'గా పిలువబడునది) ద్వారా మీ రుణ ఖాతా ఎన్‌పిఏ (నిరర్థక ఆస్తి)గా ప్రకటించబడినదని మీ దృష్టికి తీసుకురావడమైనది. మరియు ఎస్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్‌కి మీరు రుణం యొక్క మొత్తం మొత్తం బకాయిలు చెల్లించవలసి ఉంటుంది. మీరు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయం, ఛార్జీలు మొదలైనవాటితో పాటు కింద పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటుతో భవిష్యత్ వడ్డీని కూడా చెల్లించవలసి ఉంటుంది. కాబట్టి, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు ఎస్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్‌కి మీ బకాయిలను పూర్తిగా చెల్లించవలసిందిగా మేము మీకు పిలుపునివ్వడమైనది. విఫలమైతే, చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం అధికారాన్ని వినియోగించుకోవడానికి ఎస్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్‌కి అధికారం ఉంటుంది. రుణగ్రహీతలు మరియు హామీగా పెట్టిన ఆస్తుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: -

వ. సం.	లోన్ ఎక్కౌంట్ నం./రుణగ్రహీత(లు) పేరు	రుణగ్రహీత చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	హామీగా పెట్టిన ఆస్తి
1	రుణఖాతాసంఖ్య: **0VDA2303000005059887** ఉదయ్‌కుమార్ పల్లి, తిరుపీధుల ప్రవల్లిక	తోట్లవల్లూరు కనకదుర్గ కాలనీ విజయవాడ ఆంధ్రప్రదేశ్-520008	22-10-2024 & రూ.7,40,854/-	ఆర్.ఎస్.నం.141, డోర్ నం.5-135/ఎ, అసెస్‌మెంట్ నం.2241, నార్త్ వల్లూరు గ్రామం, నార్త్ వల్లూరు గ్రామ పంచాయతీ, వుయ్యూరు మండలం, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్ 521165

ప్రదేశము: గుర్గావ్
తేదీ: 26.10.2024

అధీకృత అధికారి,
శుభం హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com, ప్రాంతీయ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, ప్లాట్ నం: 43, 3వ అంతస్తు, ఎస్బీఐ బ్యాంక్ ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (యాక్ట్ నం.54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

వ. సం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతల/హామీదారు పేరు /రుణఖాతా	డిమాండ్ నోటీసు తేదీ & బాకీ మొత్తం	ఈ తేదీ నాటికి మొత్తం బకాయి	స్వాధీనత తేదీ
1	1.శ్రీ రాజా పొల్లా, తండ్రి లక్ష్మీనారాయణ (రుణగ్రహీత), 2. శ్రీమతి సైదమ్మ పొల్లా, (సహ-రుణగ్రహీత) ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. డోర్ నం:- 30-172, చెరువుబజార్, నందిగామ గ్రామం మరియు మండలం, కృష్ణాజిల్లా, ఏపి-521185. లోన్ అకౌంట్ నం. : AP/ **AP/VWD/IBPT/A000000071**	07/03/2024 & **రూ.23,10,943/-** (ఇరవై మూడు లక్షల పదివేల తొమ్మిది వందల నలభై మూడు రూపాయలు మాత్రమే)	**31/08/2024 రూ.28,86,642/-** (ఇరవై ఎనిమిది లక్షల ఎనభైఆరు వేల ఆరువందల నలభైరెండు రూపాయలు మాత్రమే)	**26/10/2024**
	స్థిర ఆస్తి వివరాలు : కృష్ణా (ప్రస్తుతం ఎన్టీఆర్) జిల్లా, నందిగామ సబ్-జిల్లా, నందిగామ మండలం, నందిగామ నగర పంచాయతీ ఏరియా, నందిగామ గ్రామం, ఆర్.ఎస్.నం. 834/3, ఎసి.0.04 సెంట్ల 48 లింకులు లేదా 195.937 చదరపు గజాల స్థలం. అందులో 18.43 చదరపు గజాల స్థలం రోడ్డు విస్తరణకు వదలగా మిగిలిన విస్తీర్ణం "ట్రెండ్‌సెట్ టవర్స్" అపార్ట్‌మెంట్‌తో 177.507 చదరపు గజాలు లేదా 148.41 చదరపు మీటర్ల స్థలం. హద్దులు: (దగ్గరి డోర్ నం.8-82/1). తూర్పు: ట్రెండ్‌సెట్ టవర్స్-బి బ్లాక్, దక్షిణం: బతిన కిషోర్‌కు చెందిన స్థలం, పడమర: ట్రెండ్‌సెట్ టవర్స్ - డి బ్లాక్, ఉత్తరం: 15 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి. ఈ సరిహద్దుల పరిధిలో "ట్రెండ్‌సెట్ టవర్స్" సి బ్లాక్‌తో 177.507 చదరపు గజాలు లేదా 148.41 చదరపు మీటర్ల విస్తీర్ణపు స్థలం. షెడ్యూల్ - బి: 592 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మరియు 258 చదరపు అడుగుల ఉమ్మడి ప్రదేశం మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 60 చదరపు అడుగుల ఒక కారు పార్కింగ్ ఏరియా మరియు తత్సంబంధ అన్ని వస్తువులతో కలిపి "ట్రెండ్‌సెట్ టవర్స్" అపార్ట్‌మెంట్ యొక్క "సి" బ్లాక్ రెండవ అంతస్తులో ఉన్న నం.201 ఆధారంగా ఉన్న ఒక ఫ్లాట్ తోపాటు 177.507 చదరపు గజాల మొత్తం విస్తీర్ణం నుండి 17 చదరపు గజాలు లేదా 14.21 చదరపు మీటర్ల విస్తీర్ణపు కొలత స్థలం యొక్క అవిభాజ్య మరియు అనిర్దిష్ట వాటా. హద్దులు: తూర్పు: ఓపెన్ టుస్కై, దక్షిణం: ఓపెన్ టుస్కై, పడమర: ఓపెన్ టుస్కై, ఉత్తరం: మెట్లు మరియు ఉమ్మడి కారిడార్.			

పైన పేర్కొన్నట్లు డిమాండ్ చేసిన మొత్తం దానిపై భవిష్యత్తు వడ్డీ కొరకు ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశము : విజయవాడ, తేదీ : 27 అక్టోబరు, 2024 **సం/-అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున**

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com, ప్రాంతీయ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.54-20-10/1ఎ, ప్లాట్ నం: 43, 3వ అంతస్తు, ఎస్బీఐ బ్యాంక్ ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్ఎల్)** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. హామీ పెట్టబడిన ఆస్తిని విడిపించు కోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హెచ్‌హెచ్ఎఫ్ఎల్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేదీ & బాకీ మొత్తం	స్వాధీనత తేదీ
1	**1. శ్రీ సరిహద్దు రాజా, (రుణగ్రహీత), 2. శ్రీమతి సరిహద్దు దీప. (సహ-రుణగ్రహీత)** నివసించునది: డి.నెం. 2-184, చిన అవుటపల్లి, పెదవుటపల్లి, అర్బన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521286. లోన్ అక్కౌంట్ నం. : **AP/VKP/GJWK/A000000693.**	12/08/2024 & **రూ.15,67,697/- (పదిహేనులక్షల అరవైఏడువేల ఆరువందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే)**	**26.10.2024**
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు: కృష్ణా జిల్లా-గన్నవరం ఎస్ఆర్ఓ- గన్నవరం మండలం-చినఅవుటపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం-చిన్నవుటపల్లి గ్రామం ఆర్.ఎస్.నం. 2/3బి - ప్రస్తుత పంచాయతీ వార్డ్ నం.1 - డోర్ నెం. 1-160 -ఇంటి పన్ను అసెస్‌మెంట్ నంబర్ 160 ప్రకారం-దీనిలో అన్ని సౌలభ్యం హక్కులతో కూడిన 193.6 గజాల ఆస్తి. హద్దులు: తూర్పు: పొనుకుమాటి సుబ్బారావు స్థలం, దక్షిణం: గోగులమూడి రంగారావు స్థలం, పడమర: సరిహద్దు రాంబాబు స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు.		
2	**1. శ్రీ పరంధామయ్య, (రుణగ్రహీత), 2. శ్రీ నాంచారమ్మ యేంద్రపల్లి (సహ-రుణగ్రహీత).** నివసించునది: ఆర్/ఓ. గ్యాస్ కంపెనీ దగ్గర, గాంధీబొమ్మ సెంటర్, పంటకాలవ రోడ్, పి నైనవరం, విజయవాడ-520012. లోన్ అక్కౌంట్ నం.:**AP/VWD/BENZ/A000000053 & AP/VWD/VJDA/A000000281**	11/07/2024 & **రూ.7,36,115/- (ఏడు లక్షల ముప్పైఆరు వేల నూట పదిహేను రూపాయలు మాత్రమే)**	**26.10.2024**
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు: ఆర్.ఎస్.నం. 100/5 & 96/1ఎ, ప్లాట్ నెం. 25, ఫిర్యాడి నైనావరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా నున్న ఎస్ఆర్ఓ పరిధిలో గల 143.0 చ.గ.లు లేదా 119.56 చ.మీ.ల విస్తీర్ణం యొక్క ఆస్తి మొత్తంగా. సరిహద్దులు : షెడ్యూల్- తూర్పు : 10 అడుగుల వెడల్పు రోడ్డు పశ్చిమం : కె. శివ నాగ మణి యొక్క మిగిలిన ఆస్తి, ఉత్తరం: కె.శివనాగమణి మిగిలిన ఆస్తి మరియు 33 అడుగుల వెడల్పు రోడ్డు దక్షిణం: పి. అప్పారావు ఆస్తి.		
3	**1. శ్రీమతి విమల కుమారి అమర్తలూరి, (రుణగ్రహీత), 2. శ్రీ భూషణం అమర్తలూరి (1వ సహ-రుణగ్రహీత), 3. శ్రీవిజయవర్ధనం ఆమర్తలూరి, (2వ సహ-రుణగ్రహీత)**, నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం:- 2-162/3, భట్టిప్రోలు, గుంటూరు జిల్లా, ఏపి- 522256. లోన్ అక్కౌంట్ నం.:**AP/VWD/VJDA/A000000715.**	11/07/2024 & **రూ.10,92,313/- (పదిలక్షల తొంభై రెండు వేల మూడువందల పదమూడు రూపాయలు మాత్రమే)**	**25.10.2024**
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు: గుంటూరు జిల్లా ప్రస్తుతం బాపట్ల జిల్లా, భట్టిప్రోలు ఉప జిల్లా, భట్టిప్రోలు మండలం, భట్టిప్రోలు గ్రామ పంచాయతీ పరిధి, భట్టిప్రోలు గ్రామం, భట్టిప్రోలు మండలం, డి.నెం. 278/4, ఎసి.1.17 సెంట్లు. అందులో పాత డోర్ నెం. 2-162/3, కొత్త డోర్ నెం. 2-181, అసెస్‌మెంట్ నెం. 381, ఆర్‌సిసి భవనంతో 242 చదరపు గజాలు లేదా 202.3 చదరపు మీటర్ల స్థలం. హద్దులు: తూర్పు: బెజవాడ వరదారావు స్థలం- 57.9 అ॥లు, పశ్చిమం: కటికల దానియేలు మరియు అతని వారసులకు చెందిన ఇల్లు- 58.9 అ॥లు, ఉత్తరం: గాలి దానమ్మ మరియు ఇతరులకు చెందిన స్థలం- 39.3 2/10 అ॥లు, దక్షిణం: 3 గజాల వెడల్పు ఉమ్మడి గల్లీ - 36 అ॥లు.		
4	**1. శ్రీ వెంకట కోటయ్య ఉల్లిగడ్డ, (రుణగ్రహీత), 2. శ్రీమతి. వెంకాయమ్మ ఉల్లిగడ్డ భర్త వెంకట కోటయ్య (సహ-రుణగ్రహీత)** నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం:8-131, చిగురుపాడు గ్రామం, అచ్చంపేట (మండలం), పలనాడు(జిల్లా), పిన్- 522409. లోన్ అక్కౌంట్ నం.:**AP/GNT/GNTR/A000000177.**	15/05/2024 & **రూ.6,04,630/- (ఆరు లక్షల నాలుగు వేల ఆరువందల ముప్పై రూపాయలు మాత్రమే)**	**25.10.2024**
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు: గుంటూరు జిల్లా ప్రస్తుతం పల్నాడు జిల్లాలో ఉంది, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, జిల్లా క్రోసూరు సబ్ జిల్లా, అచ్చంపేట మండలం, చిగురుపాడు గ్రామ పంచాయతీ, రోకటిగుంటవారిపాలెం ప్రాంతం, చిగురుపాడు గ్రామం, డి.నం. 191-2, డోర్ నెం. 8-131, అసెస్‌మెంట్ నెం. 306, ఆర్‌సిసి డాబా ఇంటితో కూడిన 145.2 చదరపు గజాల స్థలం. సరిహద్దులు:- తూర్పు: కుంభ వీరయ్యకు చెందినది ఇల్లు, పడమర : పంచాయతీ బజార్, ఉత్తరం: ఉల్లిగడ్డల వీరయ్య ఇల్లు, దక్షిణం: ఉల్లిగడ్డల నాగయ్య ఇల్లు. పై సరిహద్దుల పరిధిలో 145.2 చదరపు గజాల విస్తీర్ణం లేదా 121.96 చదరపు మీటర్ల స్థలం, 600 చదరపు అ॥ల ఆర్‌సిసి డాబా ఇల్లు. రిజిస్టర్డ్ గిఫ్ట్‌డీడ్ నం. 551/2023. తేదీ: 22.02.2023 ఎస్ఆర్ఓ క్రోసూరు.		
5	**1. శ్రీ రవి కుమార్ మందా (రుణగ్రహీత), 2. శ్రీమతి కవిత మందా భర్త రవికుమార్, (సహ-రుణగ్రహీత)**, నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం: 1-153, అంగన్‌వాడి కేంద్రం రోడ్డు దగ్గర, తాడువాయ్ గ్రామం, అచ్చంపేట (మండలం), గుంటూరు (జిల్లా), ఆంధ్ర ప్రదేశ్-522409. లోన్ అక్కౌంట్ నం.:**AP/GNT/GNTR/A000000144**	15/05/2024 & **రూ.8,94,540/- (ఎనిమిది లక్షల తొంభైనాలుగు వేల ఐదువందల నలభై రూపాయలు మాత్రమే)**	**25.10.2024**
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు ఉపజిల్లా, అచ్చంపేట మండలం, తాడ్వాయి గ్రామపంచాయతీ ప్రాంతం, తాడ్వాయి గ్రామం, సర్వే నెం. 53, డోర్ నెం. 2-50, అసెస్‌మెంట్ నెం. 250, ఆర్‌సిసి డాబా ఇంటితో 145.2 చదరపు గజాల స్థలం. సరిహద్దులు : తూర్పు: యంపోగు భాస్కరరావు ఇల్లు, పశ్చిమం : పంచాయతీ బజార్ ఉత్తరం : కష్టాల శాంతయ్యకు చెందిన ఇల్లు దక్షిణం : యక్కిరాల చంద్రశేఖర్‌కు చెందిన స్థలం, పై సరిహద్దులలో 900 చదరపు అడుగుల ఆర్‌సిసి డాబా ఇల్లుతో 145.2 చదరపు గజాలు లేదా 121.96 చదరపు మీటర్ల స్థలం. గిఫ్ట్ డీడ్ నం. 4938/2022 తేదీ: 30.12.2022, ఎస్ఆర్ఓ క్రోసూర్.		
6	**1. శ్రీమతి అంజలి బాయి భూక్యా, భర్త శ్రీ రామ చంద్ర నాయక్ భూక్యా (రుణగ్రహీత), 2. శ్రీ రామచంద్ర నాయక్ భూక్యా తండ్రి శ్రీ రామచంద్రనాయక్ భూక్యా, (సహ-రుణగ్రహీత).** నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం. 1-131, ఎలిమెంటరీ స్కూల్ దగ్గర, తూములూరు గ్రామం, కొల్లిపర మండలం. గుంటూరు జిల్లా, ఏపీ-5 2 2 3 0 4, లోన్ అక్కౌంట్ నం.:**AP/GNT/GNTR/A000000179**	15/05/2024 & **రూ.10,07,606/- (పది లక్షల ఏడువేల ఆరువందల ఆరు రూపాయలు మాత్రమే)**	**25.10.2024**
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు: గుంటూరు జిల్లా, కొల్లిపర ఉప జిల్లా., కొల్లిపర మండలం, తూములూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, తూములూరు గ్రామం, సర్వే నెం. 31/7, బ్లాక్ నెం.1, డోర్ నెం. 1-33, అసెస్‌మెంట్ నెం. 133 , ఆర్‌సిసి డాబా ఇంటితోపాటు 484 చదరపు గజాల స్థలం. సరిహద్దులు: తూర్పు : భూక్యా జ్యోతి బాయికి చెందిన స్థలం, పశ్చిమం: భూక్యా బగ్గీ నాయక్‌కు చెందిన స్థలం, ఉత్తరం: పంచాయతీ బజార్, దక్షిణం: ఆరుమళ్ల శివరామిరెడ్డికి చెందిన స్థలం. పై సరిహద్దుల పరిధిలో ఆర్‌సిసి డాబా ఇంటితో 484 చదరపు గజాలు లేదా 404.67 చదరపు మీటర్ల స్థలం. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నం. 2280/2022 తేదీ:14.12.2022 ఎస్ఆర్ఓ కొల్లిపర.		
7	**1. శ్రీమతి నాగసూర్య ప్రసూనాదేవి, భర్త శ్రీ దేవేంద్రరావు ఆడివి (రుణగ్రహీత), 2. శ్రీ దేవేంద్రరావు ఆడివి (మరణించారు) (సహ-రుణగ్రహీత), 3. కుమారి ఆడివి దివ్యశ్రీ సుగుణ సంతోషి, తండ్రి శ్రీ దేవేంద్రరావు ఆడివి.** నివసించునది: డోర్ నెం: 3-88-6, పూర్ణిమ థియేటర్ దగ్గర, పెయ్యేరు, ముదినేపల్లి, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్- 521325. లోన్ అక్కౌంట్ నం.:**AP/VWD/VJDA/A000000099**	11/07/2024 & **రూ.18,69,631/- (పద్దెనిమిది లక్షల అరవై తొమ్మిది వేల ఆరువందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే)**	**25.10.2024**
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు: కృష్ణా జిల్లా, ముదినేపల్లి మండలం, పెయ్యేరు గ్రామ పంచాయతీ వద్ద, ముదినేపల్లి ఎస.ఆర్.ఓ పరిధిలో ఉంది. డోర్ నెం: 4-167, అసెస్‌మెంట్ నెం. 506, ఆర్.ఎస్.నం. 326/1లో 0.50 సెంట్ల భూమి నుండి 242 చదరపు గజాల విస్తీర్ణంలో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులో నిర్మించిన ఆర్.సి.సి భవనం మరియు భూమి యొక్క ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: బజార్, పశ్చిమం: వేములపల్లి వెంకటరావుకు చెందిన స్థలం, ఉత్తరం: పందిరి ప్రసాదరావుకు చెందిన స్థలం, దక్షిణం: దస్తావేజుదారుల మిగిలిన స్థలం.		
8	**1. శ్రీ శ్రీనివాస పూసల, (రుణగ్రహీత), 2. శ్రీమతి పూసల రాణి, (సహ-రుణగ్రహీత)** నివసించునది: ఆర్/ఓ. డోర్ నెం: 4-197, లక్ష్మి నగర్ కాలనీ, మల్లపల్లి పంచాయతీ, అర్బన్, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్ర ప్రదేశ్-521330.లోన్ అక్కౌంట్ నం.:**AP/VWD/VJDA/A000000527**	31/07/2024 & **రూ.8,70,408/- (ఎనిమిది లక్షల డెబ్బైవేల నాలుగు వందల మూడు రూపాయలు మాత్రమే)**	**25.10.2024**
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు: అన్ని అనుభవ హక్కులతో కృష్ణాజిల్లా, గుడివాడ ఎస్ఆర్ఓ, గుడివాడ మండలం, గంగాధరపురం గ్రామం, బొమ్మలూరు గ్రామపంచాయతీ ఏరియా, ఆర్.ఎస్.నం. 57/4బి, 56/3, ప్లాట్ నం.8లో ఉన్న 130 చదరపుగజాలు లేదా 108.69 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించినదైన పాక్షికంగా పూర్తయిన ఆర్.సి.సి. భవనం మరియు భూమి యొక్క ఆస్తి మొతంగా. హద్దులు: తూర్పు: గండి వాట్సన్ ఆస్తి, దక్షిణం: ఇతరుల స్థలం, పడమర: ఇతరుల స్థలం, ఉత్తరం: 12అ॥ల వెడల్పు బజార్. రిజిస్టర్డ్ సేల్‌డీడ్ 3019/2011, తేదీ: 17.06.2011 ఎస్ఆర్ఓ గుడివాడ. రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్: 3079/2022, తేదీ: 12-04-2022 ఎస్ఆర్ఓ గుడివాడ.		
9	**1. శ్రీమతి చంద్రకళ పసలాడి, (రుణగ్రహీత), 2. శ్రీ బాబూరావు పసలాడి, (సహ-రుణగ్రహీత).** డోర్ నెం: 18/386, శ్మశానం ప్రక్కన, రైల్ పేట, గుడివాడ, జగన్నాథపురం, కృష్ణాజిల్లా, ఏపి - 521301. లోన్ అక్కౌంట్ నం.:**AP/VWD/VJDA/A000000241.**	11/07/2024 & **రూ.9,72,185/- (తొమ్మిది లక్షల డెబ్బైరెండు వేల నూట ఎనభైఐదు రూపాయలు మాత్రమే)**	**25.10.2024**
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు: అన్ని అనుభవ హక్కులతో కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, పెద యెరుకపాడు గ్రామం, డోర్ నం. 18/415-1లో ఉన్న అసెస్‌మెంట్ నం. 1068009372, ఆర్.ఎస్. నం. 17/10ఎ లో ఆర్‌సిసి డాబా ఇంటితోపాటు 106.0 చదరపు గజాలు లేదా 88.62 చదరపు మీటర్ల విస్తీర్ణపు స్థలం. హద్దులు: జుటిగె దావీదు ఆస్తి, పడమర: దగ్గు వెంకటేశ్వరరావు ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ బజార్, దక్షిణం: యేసుపోగు చిన్న కాసియ్య ఆస్తి. పార్టిషన్‌డీడ్ నం: 2149/2021, తేదీ: 20.03.2021.		

ప్రదేశము :కృష్ణా, తేదీ : **28.10.2024** సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఉపయోగపడని నైట్ షెల్టర్!

- గుడివాడలో అభాగ్యులు, అనాథలు
- కనికరించి ఎవరైన ఏదైనా పెడితే తినడం
- కొంతమందికి మాత్రమే నైట్ షెల్టర్

విశాలాంధ్ర-గుడివాడ : ఎక్కడ వారు తెలియదు, ఎవరైనా ఉన్నారో లేదో కూడా తెలియదు. కొందరు మతిస్థిమితం కోల్పోయి ఉంటే.. మరికొందరు ముసలివాళ్ళు కావడం తో సొంత బిడ్డలు వారిని రోడ్ల మీద వదలి వెళ్ళిపోవడం మనం నిత్యము చూస్తునే ఉంటాం. ఎందరో అభాగ్యులు, బిక్షగాళ్ళు నివాసం లేక రోడ్లపైన, రైల్వేస్టేషన్, బస్టాండ్, దుకాణాలు, కార్యాలయాలే వారికి నివాసాలుగా ఆశ్రయాన్ని కలిగిస్తున్నాయి. ఎండ, వాన, చలి ఏ కాలమైనా వీరు ఆయా ప్రాంతాలల్లో కానవస్తారు. ఎవరైనా కనికరించి ముద్ద పెడితే తినడం లేదంటే కడుపులోకి కాళ్ళు ముడుచుకుని పడుకుంటారు. ఇది వారి దైనందన జీవనం.

అమలుకు నోచుకోని సుప్రీం కోర్టు ఆదేశాలు..

పట్టణ ప్రాంతాల్లో ఇళ్ళు లేని నిరుపేదలకు ఆశ్రయం కల్పించాలని 2017లో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో అప్పటి నేటి టిడిపి ప్రభుత్వ హయంలో పట్టణంలోని మందపాడులోని మున్సిపల్ రిజర్వు స్థలంలోని చిన్నపాటి రేకుల షెడ్డులో తాత్కాలికం అవసాన్ని ఏర్పాటు చేశారు. తాత్కాలిక ఆవాస కేంద్ర బాధ్యతలను 2018లో రాజా రూరల్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటికి అప్పగించారు. కనీసం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కూడా కేటాయించలేదంటే మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

2017-18లో ప్రభుత్వం మారడంతో కథ మొదటికి...

అప్పటి టిడిపి ప్రభుత్వం శాశ్వత అర్బన్ నైట్ షెల్టర్ నిర్మాణానికి మెప్మా ద్వారా 2017-2018లో రూ.40లక్షలు నిధులను కేటాయించింది ఇంతలోనే ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడంతో మళ్ళీ శిబిరం కథ మొదటికి వచ్చింది. అధికారంలోకి వచ్చిన వైకాపా పట్టించుకున్న దాఖలాలు లేవు. మున్సిపాలిటీకి చెందిన పలు ఖాళీ స్థలాలున్నాయి. అవి నిరుపయోగంగా ఉన్నాయి. మున్సిపల్ అధికారులెందుకో వీటిపై దృష్టి సారించడం లేదు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అయిన పట్టించుకుంటే బాగుంటుంది.

షెల్టర్ ఉన్నా... ఆశ్రయం ఏది...

చిన్నాపాటి రేకుల షెడ్డులో ఏర్పాటు చేసిన తాత్కాలిక నైట్ షెల్టర్తో పెద్దగా ఉపయోగం లేదు. ఇక్కడ కేవలం వృద్ధులకు మాత్రమే ఆశ్రయం కల్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ షెల్టర్లో అనాథలు, వృద్ధులు, ఆ భాగ్యులతో పాటు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి అవసరమైతే రాత్రి బస ఏర్పాటు చేయాలి. నిర్దిష్ట సమయాల్లో వచ్చే వారికి భోజనం ఏర్పాటు చేయాలి. కానీ గుడివాడలో అమలైన దాఖలాలు లేవు. ఎవరైన దాతలు బోజన వసతి కల్పిస్తే వృద్ధులకు భోజనం పెడుతున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలు అరుగులే ఆవాసా కేంద్రాలు

గుడివాడ పట్టణంలో రాత్రి అయితే ముఖ్యంగా రైల్వే స్టేషన్, బస్టాండ్, పరిసరాలు ప్రధాన రహదాల వెంబడి ఉన్న దుకాణ సముదాయాల అరుగులు, ఎంపిడిఓ కార్యాలయం వద్ద అరుగుల మీద అనాధలు, నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, మతిస్థిమితం లేని వారు ఎక్కువగా కనిపిస్తారు. ఎప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులు తిరుగాడే ప్రాంతాలైన వీరి కంటికి కనిపించక పోవడం బాధాకరం.

కమ్యూనిటీ భవనానికి స్థలం వితరణ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలోని విశ్వబ్రాహ్మణ కులస్తులు కమ్యూనిటీ భవనం నిర్మించుకునేందుకు దాతలు స్థలం సమకూర్చారు. మండలంలోని తాతకుంట్లకు చెందిన పారిశ్రామికవేత్త ఎన్.టి.వెంకటేశ్వరరావు తనవంతు విరాళంగా విస్సన్నపేటలో 13 సెంట్ల స్థలాన్ని సంబంధిత కుల పెద్దలకు అందజే శారు. ఆదివారం స్థానిక కాకతీయ కమ్యూనిటీసేవాసమితి కల్యాణమండపం లో స్థలానికి సంబంధించిన పత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా దాతగా వ్యవహరించిన ఎన్.టి.వెంకటేశ్వరరావును, అతనితోపాటు అతనిని ప్రోత్సహించిన గ్రామ ప్రముఖులు నెక్కలపు వెంకటేశ్వరరావు, చలసాని వెంకటేశ్వరరావులను విశ్వబ్రాహ్మణ కులపెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కులసంఘం అధ్యక్ష, కార్యదర్శులు రంగోజు సత్యనారాయణ, కందుకూరి మోహన్, పలువురు టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి : ఎస్ఐ అర్జున్

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలని ఎస్ఐ అర్జున్ అన్నారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన, విక్రయాలు చేసినా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇసుక అక్రమ వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-నందిగామ: వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక అక్రమ వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హెచ్చరించారు. ఆదివారం కాకాని నగర్ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో మాట్లాడుతూ వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక తవ్వకాలు చేపట్టే ప్రాంతాల్లో చట్టాన్ని అమలు చేయాలని, చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారుల ను ఆదేశించారు. ప్రజలకు తక్కువ ధరకు ఇసుక ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇసుకపై సీనరేజ్,జీఎస్టీ రద్దు చేసిందన్నారు. స్థానిక అవస రాలకు ఉచితంగా ఇసుక తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. స్థానిక అవసరాల కు నదుల్లో ఇసుక సేకరించేవారు స్థానిక అధికారులకు సమాచారం అందించిన తరువాత మాత్రమే తవ్వకాలు జరపాల్సి ఉంటుందని సూచించారు. ఇసుక తీసుకెళ్లే వాహ నాలపై ఉచిత ఇసుక పథకం బ్యానర్ ఉండాలన్నారు. బల్క్ బుకింగ్తో ఇసుక కావాల్సిన వారు దరఖాస్తు చేసుకుంటే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. కేసులు పెట్టడమే కాకుండా పీడీ యాక్టును ప్రయోగిస్తామన్నారు. ఇసుక రవాణా కు ఈ-ట్రాన్సిట్ ఫారం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇసుక రవాణా చేసే ప్రతి వాహనానికి జీపీఎస్, ఉచిత ఇసుక బ్యానర్ ఉండాలన్నారు.

స్వామి వారికి వెండి పండగ బహూకరణ

విశాలాంధ్ర-మోపిదేవి : స్వయం భూవుగా వెలిసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి పెదన వాస్తవ్యులు నిరంజనరావు అనంత లక్ష్మిల కుటుంబ సభ్యులు వెండి నాగ పడగను బహుకరించారు. ఆదివారం ఆలయ ఉపకమిషనర్ మరియు కార్య నిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావుకు అందించారు. దాతలకు పూజలు చేసి సత్కరించారు.

మొవ్వ మండలానికి 8175 పింఛన్లు విడుదల

విశాలాంధ్ర-కూచిపూడి : నవంబరు 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీకి8175 మందికివిడుదలైనాయని, లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన అమౌంట్ ఈనెల30వతేదీకు బుధవారం సచివాలయానికి సంబంధించిన బ్యాంక్ ఖాతాలలో జమ పడుతుందని. వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు బ్యాంకర్స్ కు ముందుగానే తెలియపరచి ఆ మొత్తాన్ని డ్రా చేసి పంపిణీ చేసే సిబ్బందికి అందజేయాలంటూమొవ్వ ఎంపిడిఓ జె .విమాదేవిఉత్తర్వులుజారీచేశారు. సచివాలయాల వారిగా విడుదలైన పెన్షన్లు వివరాలు ఇవే... అవురుపూడి సచివాలయానికికి400, అయ్యంకికి 497, భట్ల పెనుమర్రుకు 530, చినముత్తేవికి 353, కాజ-1 కి 675, కాజ-2కు570, కోసూరుకు 903, కూచిపూడి కి 591, మంత్రి పాలెం కు 360, మొవ్వ-1 కు 468, మొవ్వ-2 కు 388, నిడుమోలుకు 562, పెదముత్తేవికి600, పెదపూడి కి 711, పెదసనగల్లుకు 511, వేములమడ సచివాలయానికి 460 పెన్షన్లుమంజూరైనట్లు ఆమె తెలిపారు.

సభ్యత్వ నమోదులో ఎమ్మెల్యే తాతయ్య



విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : అనిగండ్లపాడులో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదులో ఆదివారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ముందుగా అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ రాజకీయాల కోసమే కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తుందని, అందులో భాగంగానే దేశంలో ఎక్కడా ఏ రాజకీయ పార్టీ తీసుకోలేని నిర్ణయంతో కష్టపడిన కార్యకర్త కుటుంబాలను ఆదుకోవడం కోసం రూ.100తో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, ఎంపీటీసీ పొందూరి విజయలక్ష్మి. సొసైటీ మాజీ అధ్యక్షులు. పొందూరి వెంకటేశ్వరరావు, తొట్టెంపూడి మురళి, వలంకొండ. నరసింహారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భారంగా అపార్ !



నమోదుకు నోచుకోని వైనం

విశాలాంధ్ర-విస్సన్నపేట : రాష్ట్రంలోని విద్యార్థులందరికీ ఆధార్ తరహాలో అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అక్కౌంట్ రిజిస్ట్రీ) నెంబరు కేటాయించాలని విద్యాశాఖ ఆదేశించింది. ఇందుకు అవసరమైన సాఫ్ట్వేర్ను రూపొందించి, అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించింది. ప్రతి విద్యార్థికి సంబంధించిన విద్యాసంబంధమైన వివరాలన్నింటితో కూడిన ఒక యూనిక్ నెంబరు కేటాయింపు ఈ కార్యక్రమ లక్ష్యం. ఇంతా చేసి, నెంబరు కేటాయింపు క్షేత్రస్థాయిలో ఇటు ఉపాధ్యాయులకు, అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తీవ్ర అవస్థలు తెచ్చి పెట్టడంతో అంతంతమాత్రంగా సైతం కార్యక్రమం ముందుకు నడవని పరిస్థితి నెలకొంది. మరోవైపు అసలు ఈ నెంబరు కేటాయింపుతో విద్యార్థులకు కలిగే ప్రయోజనాలేంటనే ప్రశ్నకు ఎవరి వద్ద సమాధానం లభించని దుస్థితి నెలకొంది. పని ఎందుకు చేస్తున్నామో, దాని ప్రయోజనమేంటో తెలియక, చేస్తున్న పని పూర్తికాక ఉపాధ్యాయులు, ప్రజలు కూడా తలలు పట్టుకుంటున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 3 లక్షలకు పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఒక్క విస్సన్నపేట మండలంలోనే వీరి సంఖ్య 10,126మందిగా విద్యాశాఖలో నమోదైన రికార్డులు చెబుతున్నాయి. నెలరోజులకు పైగా అపార్ నమోదు కార్యక్రమం పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో సాగుతున్నా, నమోదులో మాత్రం నామమాత్రంగా కూడా ముందుకు సాగటంలేదు. విస్సన్నపేట మండలంలో ఇప్పటి వరకు 1300మంది విద్యార్థుల వివరాలు మాత్రమే సంబంధిత సాఫ్ట్వేర్లో నమోదు చేశారు. జిల్లావ్యాప్తంగా ఈ నమోదు శాతం సుమారు 20శాతం మాత్రమే. మిగిలిన విద్యార్థులందరి వివరాల నమోదుకు ఎంత సమయం పడుతుం దనే విషయం అర్థంకావటంలేదు. మరికొందరు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు సంబంధించిన వివరా లందించటంలో ఎదురయ్యే సమస్యలతో సతమతమవుతుండగా, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాల నమోదులో ఎదురవుతున్న సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అసలు ఈ అపార్ కేటాయింపుతో విద్యార్థులకు ఒనగూరే ప్రయోజనాలేంటని విస్సన్నపేట మండల విద్యాశాఖాధికారి సుధాకర్ను విచారించగా, చాలా ప్రయోజనాలు ఉంటాయని ఉన్నతాధికారులు తెలిపారన్నారు. వాటిలో ఒక్క ప్రయోజనం కూడా స్పష్టంగా చెప్పమని కోరగా, తనకు తెలియదంటూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా విద్యార్థులకు సంబంధించిన వివరాల నమోదులో ఆధార్లో, విద్యాలయ రికార్డుల్లో సంబంధిత విద్యార్థి పుట్టిన తేదీ వేరువేరుగా ఉండటంతో వారి వివరాలు నమోదు కావటంలేదు. విద్యార్థి, అతని తండ్రి పేర్ల స్పెల్లింగ్లో ఆధార్, అకడమిక్ రికార్డుల్లో వేరువేరుగా ఉండటంతో కూడా సంబంధిత విద్యార్థి వివరాలు నమోదుకు నోచుకోవటంలేదు. అపార్ నమోదులో ఎదురవుతున్న సమస్యలను పరిశీలించే దిశగా విద్యార్థి పుట్టినతేదీ, ఇతర వివరాల ధృవీకరణల మార్పుకు ప్రధానోపాధ్యాయునికి అవకాశాలు ఇవ్వాల్సిన అవసరం ఉందగా, అసలు ఈ నమోదుతో విద్యార్థికి కలిగే ప్రయోజనాలపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

కొత్తదశకు చేరుకున్న వరి పొలాలు

విశాలాంధ్ర-కూచిపూడి : వరి సాగవుతున్న మాగాణి పొలాల్లో పలు ప్రాంతాలలో వరి ఈని కొతదశకు చేరుకున్నాయి. మండలం లోని ఎంటి యు 10 61 రకం వరి వంగడాలు సాగైన ప్రాంతాలలో కార్తీక మాసం పౌర్ణమి దాటిన తర్వాతకోతలు మొదలుపెట్టే అవకా శాలు ఉన్నాయి. మండలంలో 25వేల ఎకరాలలో వరిసాగయినట్లు సమాచారం. మండలంలో చిరుపొట్టదశ, సుంకమీద,పాలు పోసు కుంటూ వివిధ స్థాయిలలో వరి పైరు కొనసాగుతోంది. అలాగే వెద పద్ధతిన సాగైన పొలాల సైతం ఆశాజనకంగానే కొనసాగుతునట్లు రైతులు పేర్కొంటున్నారు.

బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-మంగళవారం: అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ మాట్లాడుతూ మంగళగిరి మండలం రూరల్ పరిధిలోని ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసిన, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా తయారీ, విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ అన్నారు.

జనవరిలో మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-మంగళ గిరి : విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్స వాన్ని పురస్కరించు కొని వచ్చే ఏడాది జనవరిలో మంగళ గిరి ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉమ్మడి జిల్లాల నుంచి బెస్ట్ టీమ్‌లు ప్రీమియర్ లీగ్ సీజన్-3 పోటీలలో పాల్గొనున్నాయి. మంగళగిరి నియోజకవర్గం నుంచి కూడా ఒక జట్టు పాల్గొంటుంది. మంగళగిరి నుంచి పోటీలలో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం ఆదివారం నవులూరు పరిధిలో ఉన్న క్రికెట్ స్టేడియంలో జరిగింది. ఎంపిక చేసిన క్రీడాకారులతో సోమవారం నుంచి ప్రాక్టీస్ మ్యాచ్‌లు నిర్వహిస్తామని నిర్వహకులు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్ర స్థాయిలో జరిగే మంగళగిరి ప్రిమియర్ లీగ్ సీజన్-3లో మంగళగిరి తరుపున పాల్గొనే అవకాశం కల్పించనున్నారు. యువ తలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసీ వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహిం చేందుకు మంత్రి నారా లోకేష్ తన సొంత ఖర్చులతో వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ క్రీడాకారుల కోసం ఇప్పటికే తాడేపల్లి, మంగళగిరిలో రెండు క్రీడా మైదానాలను కూడా ఏర్పాటు చేశారు.

తల్లీచెల్లిపై కోర్టుకెక్కడం జగన్ నైతిక విలువల దిగజారుడుతనానికి నిదర్శనం: డొక్కా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : సొంత తల్లీ చెల్లిపై కోర్టుకెక్కడం జగన్ నైతిక విలువల దిగజారుడు తనానికి నిదర్శనమని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ పేర్కొన్నారు. ఆది వారం ఉదయం అరండల్‌పేటలోని తన కార్యాల యంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ వ్యవహారం చూస్తుంటే భారతీయ నైతిక విలవలు ఎలా దిగజారిపోతున్నాయో అర్ధమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో నాయకులు ప్రజలకు ఆదర్శంగా నిలబడాలే తప్పా విలన్ జీవితాలను ప్రజలకు పరిచయం చేయ కూడని హితవుపలికారు. భారతీయ న్యాయ సూత్రంపై మాజీ ముఖ్యమంత్రి చేస్తున్న దాడి ప్రజలకు తప్పుడు సంకే తాలను అందిస్తోందని విమర్శించారు. ప్రజల భూములు అక్రమంగా లాక్కొని దిగమింగారని

ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం సరస్వతి సిమెంట్స్ భూము లను తిరిగి ప్రజలకిచ్చి న్యాయం చేయాలని కోరారు. అక్రమంగా వేలాది ఎకరాల భూములను తమ ఆర్థిక లావాదేవీలకు ఉపయోగిస్తున్న వారి నుంచి ఆ భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకొని వాటిని ప్రజా అవస రాల కోసం రైతులకు అప్పగించాలని సూచించారు. తాడేపల్లి ప్యాలస్‌లోని మందీమార్బలం మొత్తం ఒకచోట చేరి ఆపరేషన్ పి పేరుతో అనేక దురాగతా లకు పాల్పడటం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. ఆపరేషన్ పి2 తాడే పల్లి ప్యాలస్ కమాండర్ అనుమతితోనే జరుగుతున్న సంగతి విజయమ్మ, షర్మిల గుర్తించాలని కోరారు. కమాం డర్ అనుమతితో పి1 ఆపరేషన్‌తో వివేకానంద రెడ్డిని హత్య చేసిన సంగతి గుర్తుచేశారు. ఆపరేషన్ పి2 ఒక కోడ్‌గా అనుకుంటున్నానని తెలి పారు. పులివెందుల ఆపరేషన్ 2 అని వాళ్ళ భాషలో అర్థం చేసుకోవచ్చని వివరించారు. సరస్వతి పవర్‌తో పాటు ఇతరుల పరిశ్రమలకు కేటాయించిన భూముల్లో వారు పరిశ్రమలను ఏర్పా టు చేయకుంటే వాటిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వానికి సూచిం చారు. పి2లో విజయమ్మ, షర్మిలకు ప్రమాదం పొంచి ఉన్నందున వారికి ప్రభుత్వం భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిపాలనాధక్షకుడైన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ వ్యవహారంపై దృష్టి సారించి సరస్వతి పవర్ భూములను స్వాధీనం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 28న ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్‌లో డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలు తమ స్థానిక సమస్యలైన త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు, సచివాలయ సేవలు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి 0863-2224202 నెంబర్‌కి కాల్ చేసి నేరుగా కమిషనర్ దృష్టికి తమ సమస్యను తెలియచేయవచ్చ న్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సజావుగా ఏఎన్‌యూ దూరవిద్య పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం నిర్వహిస్తున్న పీజీ, యూజీ పరీక్షలు ఆదివారం సజావుగా ప్రారంభమైనట్లు దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ తెలిపారు. ఆంధ్ర రాష్ట్రమంతటా 114 పరీక్ష కేంద్రాలలో ఉదయం, మధ్యాహ్నం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయని చెప్పారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పరీక్షా కేంద్రాలకు పరిశీలకులను, ప్రత్యేక స్క్వాడ్ బృందాలను, రీజనల్ కోఆర్డినేటర్లను నియమించినట్లు రామచంద్రన్ తెలిపారు. అదేవిధంగా వర్సిటీ దూరవిద్య కేంద్రంలో ప్రత్యేక విద్యార్థి సహాయ కేంద్రం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు విద్యార్థుల సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-విజయవాడ: ఈ నెల 28వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. నిధి మీనా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను పీజీఆర్ఎస్ ద్వారా చేపట్టనున్నట్టు పేర్కొన్నారు.

ఘనంగా 'రోటో ఫెస్ట్ 2024' ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రోటరీ క్లబ్ గుంటూరు ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో 'రోటో ఫెస్ట్ 2024' వారం రోజులపాటు నిర్వహించే క్రీడాడోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. క్రీడోత్సవాల ప్రారంభంలో బెలూన్లను ఎగురవేసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా గవర్నర్ శరత్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను మానసిక ధైర్యాన్ని వెలికితీసేందుకు ప్రతి సంవత్సరం అంతర్జాతీయంగా రోటో ఫెస్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. క్లబ్ అధ్యక్షులు గాలి సుబ్బారావు మాట్లాడుతూ అంతర్జాతీయంగా విస్తరించిన రోటరీ క్లబ్స్ ద్వారా సామాజిక ఆరోగ్య చైతన్య కార్యక్రమాలతో పాటు పాఠశాలల మౌలిక సౌకర్యాలు మంచినీరు, క్రీడా పరికరాలు, బెంచీలు సమకూర్చడంతో పాటు వారి శారీరక దృఢత్వానికి రోటో ఫెస్ట్ వంటి కార్యక్రమాలు వారం రోజుల పాటు నిర్వహిస్తున్నామ న్నారు. తొలిరోజు కార్యక్రమంలో 100 మీటర్లు, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్, 100 మీటర్స్ రిలే రన్, టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించామన్నారు. సోమవారం వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్ పోటీలు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో పీఎస్ కార్తికేయన్, హీరేన్ సంఘవి, క్లబ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

దీక్ష స్వాములకు మహా అన్నదానం..

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో శ్రీ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం నుంచి 41 రోజులపాటు దీక్షా స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, గత పది సంవత్సరాలుగా దాతల సహకారంతో ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలియపరిచారు. ముందుగా స్వామి వారి పీఠం పూజ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు వాసిరెడ్డి బెనర్జీ నిర్వహించగా,శ్రీ శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం ధర్మకర్త కోమరగిరి రఘురామారావు సహకారంతో ఈరోజు స్వాములకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అయ్యప్ప సేవా సమితి కమిటీ సభ్యులు గింజుపల్లి వెంకటేశ్వరరావు రేగండ్ల రవి, గజ్జి కృష్ణమూర్తి, కాకాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్ఈడీ నియాన్ బోర్డ్స్ అండ్ ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : గీత ఆర్ట్స్ క్రియేషన్స్ నూతనంగా ఏర్పాటుచేసిన ఎల్ఈడీ నియాన్ బోర్డ్స్ అండ్ ఫ్లెక్సీ ప్రింటింగ్‌ను కుమార్ పంప్స్ సంస్థ చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం ఆదివారం ప్రారంభించారు. పట్టణంలోని పాత సత్యనారాయణ టాకీస్ రోడ్డులో గల గీత ఆర్ట్స్ క్రియేషన్స్ కార్యాలయంలో ఆ సంస్థల నిర్వహకులు కె.సుబ్బారావు, కె.నారాయణల సారథ్యంలో ఎల్ఈడీ నియాన్ బోర్డ్స్, ఫ్లెక్సీ డిజైన్స్‌ను ఏర్పాటు చేశారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు కొత్త సుబ్రమణ్యం వ్యాపార సంస్థను ప్రారంభించారు. కార్యక్రమంలో కాకతీయ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ డీఎల్ కాంతారావు పాల్గొని సాంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు కె.సుబ్బారావు మాట్లాడుతూ నేమ్ బోర్డులు, ఎల్ఈడీతో కూడిన నేమ్ బోర్డులు, ఫ్లెక్సీ ప్రింటింగ్‌లను తక్కువ ధరలతో అందించేందుకు ఈ వ్యాపారాన్ని ప్రారంభించామన్నారు. 1997 సంవత్సరంలో తెనాలిలో గీత ఆర్ట్స్ క్రియేషన్స్ ప్రారంభించడం జరిగిందని, నాటి నుంచి సంస్థ ప్రజల ఆధారాభిమానాలతో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్ గ్రూప్ సంస్థల ప్రతినిధి కొత్త కృష్ణ కుమార్, సూర్య శిల్ప శాల అధినేత కాటూరి వెంకటేశ్వరరావు, ఆర్ట్స్ కళాకారులు వజ్రాల నాగరాజు, కళాకారులు లింగారావు, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం.: U65922MH2005PLC272501

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్** అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు, **రుణగ్రహీత శ్రీ/శ్రీమతి శ్రీనివాసరావు దేగల (రుణగ్రహీత), శ్రీ/శ్రీమతి కోటేశ్వరమ్మ దేగల (సహ-రుణ గ్రహీత)** లకు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా అక్కౌంట్ నంబరు LP0000000024094 లో బకాయిన పడిన మొత్తం **15-ఏప్రిల్-24** నాటికి **రూ.528969/- (ఐదు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** లను దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటితో చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ **18-ఏప్రిల్-2024** న డిమాండ్ నోటీసులు జారీ చేయ డమైనది.
రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనలతో చదివే సెక్షన్ 13(4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **23 అక్టోబరు, 2024** న లాంఛనప్రాయంగా స్వాధీన చేసుకున్నట్లు రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూ ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని, ఈ ఆస్తితో ఏవైనా లావాదేవీలు **రూ.528969/- (ఐదు లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైన వాటి కొరకు **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (గుంటూరు బ్రాంచ్)** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత. హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిర ఆస్తి వివరాలు

ఆంధ్రప్రదేశ్-522601, గుంటూరు, నరసరావుపేట, ములకలూరు, గుంటూరు జిల్లా నరసరావుపేట మండలం, ములకలూరు గ్రామ పంచాయతీ, డోర్ నం.2-138ఎ 58, ములకలూర యొక్క డి.నం.486.

తేదీ: 28.10.2024 అధీకృత అధికారి,
ప్రదేశము: గుంటూరు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన ICICI HFC LTD., Guntur వారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునదిఏమనగా, మా క్లయింటువద్దకు పల్నాడుజిల్లా, ఈపూరు(మం),కొండాయపాలెం శివారు, బొగ్గరంగ్రామ కాపురస్తులు మండాది బాలగోవింద రావుగారి భార్య మండాది హైమావతి గారు ది.22-08-2024న దఖలు దస్తావేజు నెం.33407/2024 యస్.ఆర్.ఓ. నరసరావు పేట ద్వారా మండాది బాల గోవిందరావు గారి వద్ద నుండి దఖలు పొంది సర్వహక్కులతో అనుభవించుచున్న ఆస్తిపై ఋణంకొరకు మాక్లయింటును సంప్రదించియున్నారు.అట్టి ఆస్తికి చెందిన దస్తావేజులలో ఒరిజినల్ లింకు దఖలు దస్తావేజు నెం.1265/2024 ది.02-02-2024 యస్.ఆర్.ఓ. వినుకొండ గల దస్తావేజు పోయినదని, దొరికినవారు తెచ్చి ఇవ్వగలరని తెలియజేయుచూ మా క్లయింటును ఋణముకొరకు సంప్రదించి యున్నందున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు,క్లయిములు,సెక్యూరిటీలు,హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజులలోపు వ్రాతపూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తులుగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు, వగైరాలు మాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.
షెడ్యూలు:పల్నాడు జిల్లా, నరసరావుపేట రి.డి. వినుకొండ సబ్.డి., ఈపూరు మండలం, కొండాయ పాలెం శివారు, బొగ్గరం గ్రామ పంచాయితీలోని కొండాయ పాలెం గ్రామ డి.నెం.194రు మింజుమలె అసిస్‌మెంటు నెం.605రు, డోర్ నెం.2-104రుగా గల చ.గ.163లు స్థలం, అందలి చ.అ.900లు నూతనంగా నిర్మించిన ఆర్.సి.సి.ఇల్లు వగైరా యావద్విశిష్టములతో సహా కు **హద్దులు.తూర్పు:**బజారు హద్దు.లిం.47లు,**దక్షిణం:**మోతుకూరి కోటయ్యు గారి ఇల్లుహద్దు.లిం.83లు, **పడమర:** నందిగం వెంకట శ్రీనివాసరావు గారి ఇల్లు హద్దు.లిం40లు,**ఉత్తరం:**మండాది కోటేశ్వరరావు గారి ఇల్లు హద్దు, లిం.72లు.

KOTAMRAJU HARI SANKARA PRASAD, Advocate,
Dr.No.87-142/1, Sambasiva Nagar, Lalpuram Road,
Chuttugunta, Guntur -4, Cell No.9490343123

ఈఓపీఆర్‌డీగా సత్యప్రసాద్ బాధ్యతలు

విశాలాంధ్ర-దుర్గి : మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఈవోపీ ఆర్‌డీగా పసుపులేటి హనుమత్ సత్యప్రసాద్ ఆదివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఈవోపీఆర్‌డీవీ పని చేసిన జి.లక్ష్మీనారాయణ గుప్తా సాధారణ బదిలీల్లో భాగంగా దాచేపల్లి మండలానికి వెళ్ళారు. దీంతో కారంపూడిలో ఈవోపీఆర్‌డీగా విధులు నిర్వహిస్తున్న సత్యప్రసాద్ బదిలీపై దుర్గి మండలం ఈవోపీఆర్‌డీగా వచ్చారు. ఆయన నియామక ఉత్తర్వుల నకలును ఎంపీడీవో శివప్రసాద్‌కు అందజేశారు.

నేడు శావల్యాపురంలో ప్రజాదర్బార్

విశాలాంధ్ర-శావల్యాపురం : గ్రామాల్లోని ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని సోమవారం మండ లంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్వయంగా పాల్గొని ప్రజ సమస్యలను నేరుగా తెలుసుకొనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలు దరూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు హాజరై సమస్యలు ఏమైనా ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని కోరారు.

మంచికల్లులో ఘర్షణ

విశాలాంధ్ర-రెంటచింతల: మండలంలోని మంచికల్లులో శనివారం రాత్రి ప్రహరీగోడ వివాదంలో ఘర్షణ జరిగింది. మాజీ సర్పంచి పిల్లి నాగేశ్వరరావుకు అదే సామాజిక వర్గానికి చెందిన మేకల విజయ్ కుమార్‌కు వివాదం ఉంది. ఇరువురి ఇళ్ల మధ్య ఉన్న ప్రహరీగోడను విజయ్ కుమార్ వర్గీయులు కూల్చారు. ఆ వివాదంలో ఇరువర్గాలు కర్రలతో కొట్టుకున్నారు. పిల్లి నాగేశ్వరరావు మరో నలుగురికి గాయాలైనాయి. వెంటనే గుంటూరు వైద్యశాలకు తరలించారు. నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగార్జున తెలిపారు.

జెట్టిపాలెంలో రూ.5లక్షల చోరీ

విశాలాంధ్ర-రెంటచింతల: మండలంలోని జెట్టిపాలెంలో ఇటీవల చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గుండా మల్లిఖార్జునరావు భార్య లక్ష్మీ సౌజన్య డెలివరీ కోసం ఇరువురు గత సోమవారం ఇంటికి తాళం వేసి గుంటూరు వెళ్లారు. భార్య డెలివరీ కాగానే శనివారం మల్లిఖార్జునరావు ఇంటికి వచ్చాడు. బీరువా దగ్గరకు వెళ్లి చూడగా పగలకొట్టిఉంది. అందులో ఉన్న 65 గ్రాముల బంగారు నగలు, 70 గ్రాముల వెండి వస్తువులు రూ.65 వేల నగదు మొత్తం సుమారు 5లక్షల విలువ కల్గిన సొమ్ము చోరీకి గురైనట్లు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సై నాగార్జున జెట్టిపాలెంలో చోరీకి గురైన ఇంటిని పరిశీలించారు. ఆదివారం మల్లిఖార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఘనంగా అరుద్ర శత జయంతి

విశాలాంధ్ర - గుడివాడ : సామాజిక ప్రయోజనం కోసం రాసే కవిత్వమే చిరస్థాయిగా నిలిచి ఉంటుందని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కె.మోహన్ అన్నారు. ఆదివారం స్థానిక ఏజికె ఉన్నత పాఠశాలలో సాహితీ స్రవంతి ,సాహితీ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో ఆరుద్ర శత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు సాహితీ స్రవంతి అధ్యక్షులు లంకా సురేంద్ర అధ్యక్షత వహించారు.

టీడీపీ, వైసీపీకి తేడా క్యాడర్, క్యారెక్టరే: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్రంలో అధికార తెలుగుదేశం, విపక్ష వైకాపాకు మధ్య తేడా క్యాడర్, క్యారెక్టరే అని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కార్యకర్తలే కుటుం బంగా తెలుగుదేశం ఉంటే... క్రిమినల్స్ కార్యకర్తలు, నేతలుగా ఉన్న పార్టీ వైసీపీ అని ఎద్దేవా చేశారు. కార్యకర్తల గౌరవం పెంచే పార్టీగా తెలుగుదేశం, నాయకుడిగా చంద్ర బాబు ఉంటే కుటుంబ గౌరవాన్ని దిగ జార్చిన పార్టీగా వైసీపీ, నాయకుడిగా జగన్ చరిత్రహీనులుగా మిగిలిపో తున్నారన్నారు. కార్యకర్తల పరువునే కాకుండా.. సొంత తల్లి, చెల్లిని కూడా కోర్టుకీడ్చిన చరిత్ర జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని చురకలు వేశారు. ఆదివారం కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చరవాణి ద్వారా పార్టీలో తన సభ్య త్వాన్ని పునరుద్ధరించుకున్నారు. రూ.లక్ష చెల్లించి పార్టీలో క్రియాశీలక శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకు లకు పార్టీ సభ్యత్వాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకో వడం సమాజంలో గౌరవాన్ని పెంచు తుందన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా తీసుకొచ్చిన తొలి పార్టీగా కూడా తెలుగుదేశం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. సభ్యత్వం తీసుకుంటే గతంలో రూ.2 లక్షలున్న ప్రమాద బీమా రూ.5 లక్షలకు పెంచినట్లు తెలిపారు. అలానే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చని పోయిన రోజే మట్టి ఖర్చులకు రూ.10 వేలు అందజేస్తామన్నారు. ఇలా కేవలం రూ.100తో రెండేళ్ల సభ్యత్వంతోపాటు రూ.5 లక్షల ప్రమాద బీమా, సాధారణ మరణానికి అంత్యక్రియలకు రూ.10 వేల సాయం కల్పిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్న ఒకేఒక్క పార్టీగా తెలుగుదేశం రికార్డు సృష్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంప్రదాయం కాపాడుకోవడం అందరి బాధ్యత: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకూరపాడు : నియోజకవర్గ పరిధిలోని పీసపాడు గ్రామంలో ఆదివారం నూతనంగా ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన భూపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొని భూమి పూజ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో ఆధ్యాత్మిక చింతనతో ప్రతిఒక్కరూ ఉండాలని గ్రామాలలో గ్రామ దేవతలను శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామిని ఏర్పాటు చేసుకోవడం సంప్రదాయాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కలిసిమెలిసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ప్రవీణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కంచేడి సాయిబాబా, పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

చోరీకి వచ్చిన వ్యక్తి ద్విచక్రవాహనం పోలీసులకు అప్పగింత

విశాలాంధ్ర-శావల్యాపురం : దేవాలయంలో దొంగతానికి వచ్చిన వ్యక్తి ద్విచక్ర వాహనను గ్రామస్తులు స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన మండల కేంద్రమైన శావల్యాపురంలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన శావల్యాపురంలో పోలీస్ స్టేషన్‌కి కూత వేటు దూరంలో అర్ధంకమ్మ, పోలేరమ్మ దేవాలయాలు ఉన్నాయి. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయంలో చోరీకి ప్రయత్నిస్తుండగా, సమీపంలో నివాసం ఉంటున్న ప్రజలు చోరీ విషయాన్ని గుర్తించి వెంటనే దేవాలయం నిర్వాహకుడు పాలడుగు అయ్యన్నకు తెలియచేశారు. వెంటనే ఆయన దేవాలయం వద్దకు చేరుకుని దొంగతనం చేస్తున్న వ్యక్తిని కర్రతో కొట్టగా, అతను తప్పించుకుని పారిపోయాడు. చోరీ చేయడానికి వచ్చిన వ్యక్తి ఏపీ 07 బీఏస్ 3406 నెంబరు గల ద్విచక్రవాహనం తీసుకుని రాగా, అతను పారిపోయిన తరువాత గ్రామస్థులు విషయాన్ని పోలీసులకు తెలిపారు. పోలీసులు వచ్చి దేవాలయం బయట వదిలిపెట్టిన ద్విచక్రవాహనను తీసుకుని వెళ్లి స్టేషన్ బయట నిలిపారు. నెంబరు ఆధారంగా వాహనం సత్తెనపల్లికి చెందిన సంతోష్ దిగా గుర్తించారు. ద్విచక్రవాహనంను స్టేషన్ లోపల ఉంచి భద్రపర్చాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా బయట ఉంచడంతో అదీ కాస్తా ఎవరో తీసుకుని వెళ్లారు. విషయం తెలిసిన గ్రామస్తులు ఆదివారం సాయంత్రం స్టేషన్ వద్దకు వెళ్లి ఎస్సై లేళ్ల లోకేశ్వరరావును తాము పట్టించిన ద్విచక్రవాహనం గురించి ఆరా తీశారు. దీంతో ఆయన ఏమి చెప్పలేకపోయారు. స్టేషన్ ఆవరణలోని నిఘా నేత్రాల్లో ఒకటి పని చేయడం లేదని, వాహనం ఎవరూ తీసుకుని వెళ్లారో తెలియకుండా పోయిందని తెలిపారు. పోలీస్ స్టేషన్ వద్ద ఉంచిన వాహనం కనిపించకపోవడంపై గ్రామస్థులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అక్కడ ఉండే వాహనాలకు దిక్కు లేకుండా పోతే ప్రజల ఇళ్ల వద్ద ఉండే వాహనాల పరిస్థితి ఏమిటని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికేనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి స్టేషన్ ఆవరణలో నిఘా నేత్రాలు సక్రమంగా పని చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించండి: సీపీఐ

విశాలాంధ్ర - కారంపూడి : స్థానిక ఆదినారాయణ కాలనీలో మౌలిక సదుపాయాలు కలిపించాలని సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా అన్నారు. రెండు వందల కుటుంబాలు కాలనీలో నివాసం ఉంటున్నాయని, సరైన సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నరన్నారు. కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జానీ, మురళి, లక్ష్మయ్య,సిపిఐ బాబు, జనసేన ఎస్. సి సెల్ నాయకుడు పాలేపోగు బాబు పాల్గొన్నారు.

ఆలయంలో భక్తుల ప్రార్థనలు

విశాలాంధ్ర- విజయపురి సౌత్ : విజయపురిసౌ త్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ విచారణ గురువు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ మాట్లాడుతూ సర్వ మానవ పాపాలను తొలగించేందుకు దైవ కుమారుడైన ఏసుక్రీస్తు మానవరూపాన్ని ధరించి సమస్త జీవకోటి ఆచరించాల్సిన విధి, విధానాలను వెలుగులోకి తెచ్చారని వెల్లడించారు. ఏసుక్రీస్తు సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. దైవ సందేశాన్ని పాటించి సమాజంలో మంచి వ్యక్తులుగా గుర్తింపు పొందాలని చెప్పారు. అనంతరం దివ్యబలి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తేరు ప్రదక్షిణలో భక్తులు భారీగా పాల్గొన్నారు.

రేపు జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ జట్లు ఎంపిక

విశాలాంధ్ర-శావల్యాపురం: జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, విద్యా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన శావల్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం అండర్-14,17 జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ బాలికల జట్లు ఎంపిక నిర్వహించడం జరుగుతుందని హెచ్ఎం బొడ్డపాటి విజయలక్ష్మీ, పిడి రాగుల రాధకృష్ణమూర్తి ఆదివారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఎంపికకు జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు అందరూ పాల్గొంటారని, పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు బెజవాడ ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు బి.వి.నాగేశ్వరరావు షీల్డ్ అందచేస్తున్నారని, మరి కొంత మంది దాతలు కూడా తమ వంతు సహాయ సహకారాలు కూడా అందిస్తున్నారని అన్నారు.

ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డిపై అసత్య కథనాలు దుర్మార్గం

విశాలాంధ్ర-మాచర్ల: నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటు పడే ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డిపై ఓ ప్రధాన పత్రికలో అవినీతి ఆరోపణలు చేయడం దుర్మార్గమని ఆ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, యనమల కేశవరెడ్డి, మద్దిగపు వెంకట రామిరెడ్డి, కొమెరా దుర్గారావు తీవ్రంగా ఖండించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అక్రమ రేషన్, గ్రానైట్, లిక్కర్, పంటకాలువల మరమ్మత్తులలో అవినీతి జరిగిందంటూ కథనంలో వాస్తవం లేదన్నారు. అక్రమాలు జరిగాయంటూ ఆరోపించిన పత్రికే మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మచ్చలేని నాయకుడని, ప్రజాభిమానాన్ని పొందిన నాయకుడుంటూ ఎన్నో కథనాల్లో ప్రచురించడం జరిగిందన్నారు. కానీ కొంతమంది తప్పుడు సమాచారాన్ని అందించి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డిపై బురదజల్లే పనులు చేస్తున్నారన్నారు. పంట కాలువల ద్వారా ప్రతి చివరి భూమికి నీటినందించేందుకు సొంత నిధులతో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కాలువ పలను చేపట్టడం జరిగిందన్నారు. కేవలం రైతుల సంక్షేమం కోసమే కనీసం టెండర్లు కూడా లేకుండా పనులు చేస్తున్నామని, బిల్లులు మంజూరు కాకుండానే అవినీతి ఎలా జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. విషయంపై సమగ్ర విచారణ జరిపించి నిజ నిర్ధారణ చేయాలని వారు డిమాండ్ చేశారు. నాటి వైసిపి పాలనలో మీడియా కూడా స్వేచ్ఛను కోల్పోయిందని, కానీ ప్రస్తుతం చంద్రబాబు పాలనలో అందరూ స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతున్నారన్నారు. సమావేశంలో షేక్ మదర్ సాహెబ్, పేరువాల, పుల్లారావు, మాచర్ల వాసు, జల్లెడ ఏడుకొండలు, అనంత రాములు, సూరె ఎలమంద, రామా టాకీస్ జానీబాబు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు విద్యార్థుల సన్మానం

ప్రభుత్వ కళాశాలలో అరుదైన ఘనత

సీపీఐ నేత తెలనాకుల సత్యనారాయణ కృషి ఫలితమే

విశాలాంధ్ర-దాచేపల్లి : నారాయణ పురంలోని పీవీకే, కేపీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాజాగా ఓ అరుదైన ఘనత చోటు చేసుకుంది. రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో విద్యార్థులు తల్లిదండ్రులకు గౌరవం లభించింది. పదో తరగతి వరకు ఇటువంటి సమావేశాలు జరగడం చూశాం గానీ, ఆ తర్వాత ఇంటర్మీడియట్ స్థాయిలో అటు ప్రైవేటులో గానీ, ఇటు ప్రభుత్వ కళాశాలల్లో గానీ నిర్వహించిన దాఖలాలు లేవు. ఇటువంటి అరుదైన రికార్డు దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగింది. ఇదంతా సీపీఐ సీనియర్ నాయకుడు, కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు, మహాత్మాగాంధీ విద్యాభివృద్ధి ట్రస్టు చైర్మన్ తెలనాకుల సత్యనారాయణ సారథ్యంలో ఈ అపూర్వ ఘనత దక్కింది. 1996 ప్రాంతంలో 13 మంది విద్యార్థులతో దాచేపల్లిలో ఈ కళాశాల ఏర్పాటైంది. దీని కోసం సొంత భవనాలు నిర్మించినప్పటికీ అప్పట్లో అవి దూరంగా ఉండడంతో మూత పడింది. వీటికి ముందు, తర్వాత ఉన్నత పాఠశాల, పూర్వ గ్రామ పంచాయతీ భవనంలో సైతం కళాశాలను నడిపారు. అయినప్పటికీ విద్యార్థులు లేకపోవడంతో కళాశాల మూతపడే దశకు చేరుకుంది. ఈ క్రమంలో కళాశాల నిర్వహణ బాధ్యతను సీపీఐ నాయకుడు, రామాపురం పాఠశాలల అభివృద్ధి ప్రదాత తెలనాకుల సత్యనారాయణ భుజాన వేసుకున్నారు. ఫలితంగా 97 సెంట్ల స్థలాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో ఇప్పటి వరకు ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో కోట్ల వ్యయంతో 24 తరగతి గదులు సమకూరాయి. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీతో పాటు వృత్తి విద్యా కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి. సైన్స్ ల్యాబ్ ఉంది. ప్యానెల్ బోర్డు ద్వారా విద్యాభ్యాసం జరుగుతోంది. ఈ విద్యా సంవత్సరంలో దాదాపు 200 మంది విద్యార్థులు ఉన్నారు. 12 మంది అధ్యాపకులు పని చేస్తున్నారు. దీన్ని నిలపడం కోసం తెలనాకుల సత్యనారాయణ దాతల సహకారంతో 21 సంవత్సరాల నుంచి విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్నం పూట భోజనం పెడుతున్నారు. ఇంకా దీని నిర్వహణ కోసం ఒక ట్రస్టును కూడా తాజాగా ఏర్పాటు చేశారు. ఇటువంటి కళాశాలలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరినీ అబ్బురపరిచారు. పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఇష్టమైన ఆటలతోనే 90శాతం పక్షవాతాన్ని నిరోధించవచ్చు

'వరల్డ్ స్ట్రోక్ డే' సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో డాక్టర్ విజయ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రస్తుతం మనం అనుసరిస్తున్న ఆధునిక జీవన శైలిలో ప్రతి నలుగురిలో ఒకరికి పక్షవాతం వస్తున్నట్లు ప్రముఖ సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.విజయ తెలిపారు. మనకు ఇష్టమైన వివిధ ఆటలు వల్ల 90శాతం పక్షవాతాన్ని నిరోధించవచ్చని అన్నారు. రోజువారీ దైనందిన కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు అరగంట సేపు వ్యాయమం, ఆటలు ఆడటం వల్ల పక్షవాతం వచ్చే అవకాశాలు చాలా తక్కువ అన్నారు. ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా న్యూరో సైంటిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియం నందు డాక్టర్ విజయ గుంటూరు పట్టణంలోని న్యూరాలజిస్టులతో కలిసి పక్షవాతం గురించి విధి విధానాలు వివరించారు. ప్రతిరోజు ఏదో ఒక స్పోర్ట్స్ ఆడాలని లేదా వ్యాయామం ఆడి పక్షవాతానికి దూరంగా ఉండాలన్నారు. డాక్టర్ తారకనాథ్ మాట్లాడుతూ మనం యాక్టివ్‌గా ఉంటేనే బీపీ, షుగర్ అన్నీ కంట్రోల్‌లో ఉంటా యని, దీంతో పక్షవాతాన్ని నిరోధించవచ్చన్నారు. నిరంతరం టీవీకి అతుక్కోకుండా.. మంచానికే పరిమితం కాకుండా నడక, ఎక్సర్‌సైజులు చేయాలని సూచించారు. ముఖ్యంగా మీ ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొలుత ఎన్టీఆర్ స్టేడియం నుంచి గుజ్జనగుండ్ల వాకింగ్ ట్రాక్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, డాక్టర్ బిందు, డాక్టర్ ఎన్ఎస్ఆర్, డాక్టర్ ఉషా, డాక్టర్ నటరాజ్, డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రవీణ్, లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

హాస్యం ఒక ఆప్తమిత్రుని వంటిది

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : హాస్యం ఒక ఆప్తమిత్రుని వంటిదని, అది మనల్ని నవ్విస్తుంది, కవ్విస్తుంది, ఆనందపరవశుల్ని చేస్తుందని, అది మన పరిచయాల్ని పెంచుతుందని పలువురు హాస్య ప్రియులు తెలిపారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'హాస్య వల్లరి-నవ్వు నవ్వించు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రచయిత, సినీ దర్శకుడు కె.జయకుమార్ మాట్లాడుతూ హాస్యం ఉత్సాహంగా..ఆనందంగా జీవించటానికి అవసరమైన పరిసరాలను సృష్టిస్తుందన్నారు. గొప్ప ఔషధిలా పని చేస్తుందని, అధిక ఆరోగ్యదాయిని, అనందదాయిని అని కొనియాడారు. నటుడు, రచయిత కొప్పరాజు విజయ సారధిబాబు మాట్లాడుతూ నవ్వు ఆకర్షణీయమైనదో..ఆనందకరమైనదో మాత్రమే కాదని ఆరోగ్య ప్రదమైనదని వైద్య రంగ ప్రముఖులే ప్రకటిస్తున్నారని తెలిపారు. లాఫర్ స్టడీ ప్రకారం రక్త ప్రసరణ బాగుండాలన్నా..గుండె సమస్యల బారిన పడకుండా ఉండాలన్నా మందుల కన్నా నవ్వటమే మేలన్నారు. ఈ కార్యక్రమంలో బసవగుప్తా, వెంకటేశ్వర్లు, అప్పారావు, రేవతి, ప్రమీల, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తగ్గని అతిసార.. పెరుగుతున్న కేసులు

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని అంజనీపురం కాలనీలో అతిసార కేసులు తగ్గకపోగా పెరుగుతున్నాయి. అక్కడ వైద్య శిబిరం కొనసాగుతోంది. పారిశుధ్య పనుల ప్రక్రియ పూర్తయింది. మురుగు నీటితో కలుషితమైన తాగునీటి బోరు వాడకాన్ని కూడా నిలిపివేశారు. దాని స్థానంలో ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేస్తున్నారు. అయినప్పటికీ కేసులు తగ్గుముఖం పట్టడం లేదు. తాజాగా ఆదివారం మరో ఐదారు కేసులు నమోదైనట్లు తెలిసింది. దీనిపై ఆరా తీస్తే ఇళ్ళలో ఉన్న పాత కేసులే మళ్ళీ వస్తున్నట్లు పీహెచ్‌సీ సిబ్బంది చెబుతున్నారు. ఏదేమైనప్పటికీ అధికార యంత్రాంగం ఇంకోమారు దృష్టి సారించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం : పార్టీ సభ్యత్వ కార్యక్రమాలను రాష్ట్రంలో తాడికొండ నియోజక వర్గాన్ని ముందంజలో ఉంచాలని పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి కోటేశ్వరరావు అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై మండల కేంద్రమైన ఫిరంగిపురంలో పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్య ప్రజలు ఎంతో మంది పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విధానాన్ని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆలోచించి ఆర్థికంగా వారి జీవితాలు నిలదొక్కుకునేందుకు రూ.100ల సభ్యత్వంతో రూ.5 లక్షల వరకు ఆ వ్యక్తికి, కుటుంబానికి భీమా సౌకర్యం కల్పించడం విశేషమన్నారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ సేవలను కొనియాడుతూ సామాన్య ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేస్తున్న శ్రావణ్‌కుమార్ మన నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉండటం ఎంతో అదృష్టమని అన్నారు. పేద ప్రజలతో మమేకమై నిత్యం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాష్ట్రానికే ఆదర్శంగా ఉన్నారని అన్నారు. మండలంలో 20 రోజుల పాటు నిర్వహించే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన కోరారు. మండల పార్టీ అధ్యక్షులు మండవ నరసింహారావు, కటికల రాము, ఎస్.నాగేశ్వరరావు, పెరికెల వెలంగిణి రాజు, పెరికెల హృదయరాజు, నల్లజర్ల అప్పయ్య, మునగపాడు సుభాని, వేల్పుల అంకారావు, పున్నారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు-కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ ఓటుకు సంబంధించి పట్టభద్రులందరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని టీడీపీ 31వ డివిజన్ పార్టీ అధ్యక్షురాలు దాసరి రమణ పిలుపునిచ్చారు. దాసరి రమణ ఆధ్వర్యంలో స్థానిక బోరింగ్ పంపు సెంటర్, ఫాతిమా నగర్ నందు శని, ఆదివారాల్లో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. దాసరి జ్యోతి ఓటరు నమోదు కేంద్రాన్ని ఆదివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019 మే లోగా ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారంతా ఓటు నమోదుకు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఎం విజయబాబు, బాలు, రవి, సునీల్ కుమార్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధులపై అవగాహన ఉండాలి

ఆరోగ్య సభలో యూరాలజిస్ట్ డాక్టర్ వెంకట నాయుడు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కిడ్నీ వ్యాధుల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ వెంకట నాయుడు అన్నారు. మానవుని శరీరంలో అతి ముఖ్యమైన అవయవాలు మూత్రపిండాలని, రక్తాన్ని శుద్ధి చేసి వివిధ అవయవాలకు పంపే ప్రక్రియలో వీటి పాత్ర చాలా ముఖ్యమని, అలాంటి ముఖ్యమైన మూత్రపిండాలు అనారోగ్యానికి గురైతే రక్తం శుద్ధి చేసే ప్రక్రియ దెబ్బతిని తదుపరి మిగిలిన అవయవాలు కూడా అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఆరోగ్య సభలో డాక్టర్ వి.వెంకట నాయుడు మాట్లాడారు. మనం తీసుకునే నీటిలో వివిధ ఆహార పదార్థాల మూలంగా మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడతాయని, మూత్రపిండాలలో ఏర్పడే ఈ రాళ్ల పరిమాణం చిన్నవి అయితే సాధారణంగా మూత్ర విసర్జనలో పడిపోతాయని, ఒక్కొక్కసారి రాళ్ల పరిమాణం చిన్నవి అయినా అవి ఏర్పడిన ప్రదేశాన్ని బట్టి మూత్ర విసర్జనలో బయటకుపోయే అవకాశంలేక శస్త్ర చికిత్సకి వెళ్ళాల్సి వస్తుందని చెప్పారు. సాధారణంగా మూత్రం తెల్లగా రావాలని, అలా కాకుండా పసుపు రంగు వర్ణంలో ఉంటే అది మనం తీసుకునే నీరు సరిపోలేదు అనేందుకు సంకేతంగా భావించవచ్చన్నారు. అలాంటి సందర్భాల్లో నీరుని కొంచెం ఎక్కువ తీసుకోవాలని, సాధారణంగా ఒక వ్యక్తి విడతల వారీగా రోజుకు నాలుగు నుండి ఐదు లీటర్ల నీటిని తీసుకోవాలని సూచించారు. మధుమేహం ఉన్న వారిలో ఈ యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువ అని, ఇన్ఫెక్షన్ వచ్చిన సమయంలో చలి జ్వరం, మూత్ర విసర్జనలో మంట లాంటి లక్షణాలు కనబడతాయని పేర్కొన్నారు. ఇలాంటి యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ మందుల ద్వారా నయం చేయవచ్చని, క్యాన్సర్ మన శరీరంలో చాలా అవయవాలకు సంక్రమించే అవకాశం ఉన్నప్పటికీ ఈ మూత్రపిండాల విషయంలో చూస్తే కిడ్నీ క్యాన్సర్, బ్లాడర్ క్యాన్సర్, టెస్టికల్స్ క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ లు వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టంచేశారు. ధూమపానం వల్ల కూడా ఈ క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, మూత్ర పిండాలకు సంబంధించిన క్యాన్సర్ విషయాల్లో లాప్రోస్కోపి విధానం ద్వారా శస్త్ర చికిత్స చేసే అవకాశం ఉందన్నారు. ప్రోస్టేట్ క్యాన్సర్ సాధారణంగా 60 సంవత్సరాలు దాటిన పురుషుల్లో ఎక్కువ అని, వీటికి కూడా అధునాతన చికిత్స, అధునాతన పరీక్షలు, అధునాతన వైద్యం నేడు అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రోస్టేట్ క్యాన్సర్ సాధారణంగా 75శాతం మందిలో మందుల ద్వారా నయం చేయవచ్చని, ఒక 25 శాతం మందిలో శస్త్ర చికిత్స అవసరపడుతుందన్నారు. మూత్ర పిండాలు అనారోగ్య సమస్యలకు గురైనపుడు సాధారణంగా బ్లడ్‌లో రియల్ లెవల్, యూరిన్‌లో ఆల్బుమిన్ శాతం పెరుగుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో మూత్ర పిండ సమస్యతో బాధపడే వారు లేదా దీర్ఘకాలికంగా మధుమేహ వ్యాధితో బాధపడేవారు ఈ క్రియాటిన్ పరీక్ష తరచుగా చేయించుకుంటే మంచిదని సూచించారు. గాల్ బ్లాడర్ తీసుకున్న ఆహారాన్ని జీర్ణం చేసేందుకు అవసరమైన బైల్ జ్యూస్‌ను నిల్వ ఉంచే ప్రదేశంగా భావించవచ్చని, ఒక్కొక్కసారి ఈ గాల్ బ్లాడర్‌లో కూడా రాళ్లు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ గాల్ బ్లాడర్‌లోని రాళ్లు కూడా శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చని, ఒక్కొక్కసారి ఈ గాల్ బ్లాడర్ తొలగించాల్సిన అవసరం ఏర్పడుతుందని, అలాంటి సందర్భాల్లో ప్రస్తుతం అందుబాటులోకి వచ్చినదే హోల్ సర్జరీ ప్రత్యేక ద్వారా ఎక్కువ కోత లేకుండా వైద్యం చేసే ప్రక్రియ అందుబాటులో వచ్చిందన్నారు. ఈ ఆరోగ్య సభకు టీవీ సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా.. డాక్టర్ రమ్య, డాక్టర్ రవీంద్ర కుమార్, సీనియర్ యోగాచార్యులు ఇందు శేఖర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

మహా రుద్రాభిషేకంలో పాల్గొనండి

విశాలాంధ్ర – వినుకొండ : లోక కళ్యా ణార్థం జరుగు మహా రుద్రా భిషేకం ప్రత్యేక పూజల్లో ప్రజలు వేలాదిగా పాల్గొని స్వామివారి ఆశీ స్సులు పొందాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. పట్టణ ప్రముఖుల ఆధ్వర్యంలో నవంబర్ 10న సాయంత్రం స్థానిక కారంపూడి రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్లో మృత్తికా (మట్టి) శివలింగానికి మహా రుద్రాభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరగనున్నాయి. దీనిలో భాగంగా ఆదివారం వాసవి కళ్యాణ మండపంలో మహా రుద్రాభిషేకం పోస్టర్లను ఎమ్మెల్యే జీవీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, నిర్వాహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలు వితరణ

విశాలాంధ్ర–దుర్గి : పోలీసు స్టేషన్‌కు సీఎం నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను జనసేన దుర్గి పట్టణ అధ్యక్షులు రుద్రాల రవి బహుకరించారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలను ఎస్సై ఎల్.సుధీర్ కుమార్‌కు అందజేసి, వాటిని పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేయాలని రవి కోరారు. ఈ కార్యక్రమంలో సూరె రామకృష్ణ, కటకం ఉదయ్, సూరె సుబ్రహ్మణ్యం, సూరె సుధీర్, కొటారు సైదారావు ఉన్నారు.

మూడు చక్రాల రిక్షా అందజేత

విశాలాంధ్ర–తాడేపల్లి : వడ్డేశ్వరం గ్రామానికి చెందిన హల్లెలూయ ప్రార్ధన మందిరం వ్యవ స్థాపకులు, సహా దరులు పాస్టర్ శాంసంగ్ వారి చర్చికి అవసరాల నిమిత్తం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, దాత కాట్రగడ్డ మధుసూదన్ రావు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో మూడు చక్రాల రిక్షా బండిని(రూ.16 వేల ఖర్చుతో) ఆదివారం వారికి మధుసూదన్ రావు చేతుల మీదుగా అందచేశారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు ఈపూరి బాబు, కాట్రగడ్డ మధుసూదన్ రావు, వడ్డేశ్వరం అబ్రా హం, షేక్ నాగూర్ వలి, షేక్ ఇమాంస, కంచర్ల కోటే శ్వరరావు, వడ్డేశ్వరం తంబి, బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థనా మందిరాల సమీపంలో మద్యం దుకాణాలొద్దు

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : పాత గుంటూరు మణి హోటల్ సెంటర్‌లో దేవాలయం, ప్రార్థనా మందిరాలకు సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటును నిరసిస్తూ చేస్తున్న పోరాటానికి సీపీఎం సంపూర్ణ సంఘీభావం తెలియజేస్తుందని సీపీఎం పాత గుంటూరు శాఖ కార్యదర్శి శనగపల్లి కార్తీక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ప్రత్యేకించి మహిళలు వ్యతిరేకించిన చోట నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకుండా ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల నిరసనలను పరిగణనలోకి తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

గోశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత: కమిషనర్

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : నగరపాలక సంస్థ గోశాలలో ఆవు లకు మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందు కు తగిన ఏర్పాట్లు చేయాలని కమిష నర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులను ఆదేశం చారు. ఆదివారం వెంగళాయపాలెం లోని జీఎంసీ గోశాలను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో రోడ్ల మీద ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించే ఆవు లు, ఎద్దులు, పశువులను గోశాలకు తరలిస్తున్నామన్నారు. గోశాలలో ఆవులను శుభ్రం చేయడానికి, నీరు బయటకు వెళ్లడానికి వీలుగా ప్లాట్ ఫారం, అదనపు షెడ్‌ను ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే మేతకి వినియో గించే గడ్డి తడవకుండా కూడా షెడ్ వేయాలన్నారు. ఆవుల సంర క్షణకు కేటాయించిన సిబ్బంది వివరాలను తమకు అందించాలని, ప్రజారోగ్య అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గోశాలకు తరలించిన ఆవు లను సదరు యజమానులు కావాలని అడిగిన ప్పుడు, వారికి అప్ప గించడానికి నిర్దేశిత ఫైన్, డాక్యు మెంటేషన్ సిద్ధం చేయాలని అన్నారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, డీఈఈ కళ్యాణ రావు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఆనందకుమార్, టీపీఎస్ లక్ష్మణ స్వామి, ఏఈ రవి కిరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

అతిసార మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర–దాచేపల్లి : నగర పంచా యతీ పరిధిలోని అంజనీ పురం కాలనీలో అతిసార వ్యాప్తి చెందడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషయం విది తమే. మరో 20 మంది వాంతులు, విరేచనాలతో ఆసుపత్రి పాలై చికిత్స పొంది ఇళ్లకు వచ్చారు. దాంతో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కాల నీలో వైద్య శిబిరం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి నారాయ ణపురంలోని వైసీపీ కార్యాలయానికి వచ్చారు. స్థానిక నాయకులతో పిచ్చా పాటిగా మాట్లాడారు. రానున్న కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గురించి చర్చిం చారు. పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం అంజనీపురం కాలనీలో అతిసార మృతుల కుటుంబాలకు రూ.50 వేల ఆర్థిక సాయం చేశారు. స్థానిక నాయకులు మృతులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బండారు చినవీరయ్య కుటుంబ సభ్యులకు చెరో రూ.25 వేలు చొప్పున అందజేశారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ, గ్రామీణ ఎంపీపీ కందుల జాను, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

విద్య ద్వారానే సూర్య బలిజల అభివృద్ధి

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : తరతరాలుగా సామాజిక వివక్షత ఎదుర్కొన్న సూర్య బలిజలు స్వాతంత్ర అనంతరం విద్యను ఆయుధంగా మలుచుకొని ఎదుగుతున్నారని వారి సామాజిక, రాజకీయ, ఆర్థిక, అభ్యున్నతికి విద్యను ఆయుధంగా చేసుకోవాలని రాష్ట్ర సూర్య బలిజ సంఘం నాయకులు చదలవాడ రఘు రాం పేర్కొన్నారు. స్థానిక బ్రాడీపేట సీపీఎం కార్యాలయం జాషువా విజ్ఞాన కేంద్రంలో జిల్లా సూర్య బలిజ విద్యా సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉప కార వేతనాలు, నోటు పుస్తకాలు, ఇతర విద్య ఉపకరణాలు అందించే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన సంఘం కార్యదర్శి మద్దెల కైలాష్ నాథ్ బాబు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా విద్యా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు, విద్య ఉపకరణాలు అందించడంతోపాటు పోటీ పరీక్షలకు కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ తమ సంఘీయుల విద్యార్థులు ఎదుగుదలకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యా సంఘం రూపొందించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సూర్య బలిజ విద్యా సంఘం నాయకులు డాక్టర్ చదలవాడ రవి, చదలవాడ వేణు, సిహెచ్ సుధాకర్, సిద్ద బత్తిని విజయ్ కుమార్, సిహెచ్ శ్రీనివాసరావు, పువ్వుల మహేష్, దాసరి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్, కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర–దాచేపల్లి : గ్రామీణ మండలంలోని కృష్ణా నదీ తీరానున్న భట్రుపాలెం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కల్యాణం సందర్భంగా నవంబరు 15న కనుల పండువగా తిరునాళ్ళ జరుగనుంది. ఈ నేపథ్యంలో ఆ దేవస్థానం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నవంబరు 5 నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్, కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. దాని కోసం కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. క్రికెట్ విభాగంలో మొదటి బహుమతి రూ.25 వేలు గురజాల ఎమ్మెల్యే యర పతినేని శ్రీనివాసరావు, రెండో బహు మతి రూ.20 వేలు టీడీపీ నేత తోట వెంకటేశ్వర్లు, మూడో బహుమతి రూ.10 వేలు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కేశా వతు సుధాకర్ నాయక్(భట్రు పాలెం), నాలుగో బహుమతి రూ.5 వేలు టీడీపీ జిల్లా కార్యదర్శి పగడాల భాస్క రరావు ఇవ్వనున్నారు. అదేవిధంగా కబడ్డీ విభాగంలోను మొదటి బహుమ తి రూ.20 వేలు పిడుగురాళ్ల గ్రామీణ జెడ్పీటీసీ సభ్యుడు జంగా కోటయ్య, రెండో బహుమతి రూ.15 వేలు జనసేన గురజాల నియోజక సమన్వ య కర్త కటకం అంకారావు, మూడో బహుమతి రూ.10 వేలు శ్రీ వికాస్ జూనియర్ కళాశాలతో పాటు గణితి నాగేశ్వరరావు, నాలుగో బహుమతి రూ.5 వేలు టీడీపీ యూనిట్ ఇన్‌చార్జ్ బొమ్మిరెడ్డి నారాయణ ఇవ్వనున్నారు. క్రీడాకారులకు టీ-షర్టులు నాయబ్ షేక్ అబ్దుల్లా, భల్ సింగ్ నాయక్, షీల్డులు టీడీపీ రాష్ట్ర ఎస్టీ విభాగం కార్యనిర్వహణ కార్యదర్శి బాలాజీ నాయక్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రంగానాయక్, జనసేన మండల శాఖ ఉపాధ్యక్షుడు అనిల్ ఇవ్వనున్నారు. పూర్తి వివరాలకు 9014928833, 9392020394, 9866339166 నంబర్లకు సంప్రదించాలని కమిటీ సభ్యులు కోరారు.

అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు: సీఐ

విశాలాంధ్ర– మంగళగిరి: నిబంధనల ప్రకారం లైసెన్సులు పొందిన వారు మాత్రమే దీపావళి సామాగ్రి దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని మంగళగిరి పట్టణ సీఐ వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా టపాసులు నిల్వ ఉంచిన లైసెన్సు లేని దుకాణాలను ఏర్పాటు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనల ప్రకారం లైసెన్స్ పొందిన వారు మాత్రమే దీపావళి సామాగ్రి అమ్ముకునే అవకాశం ఉందన్నారు.

బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి: ఎస్ఐ

విశాలాంధ్ర–దుర్గి : ఈ నెల 31న దీపావళి పండుగను పురస్కరిం చుకుని మండల పరిధి లోని గ్రామాల్లో దీపా వళి మందుగుండు సామాగ్రి విక్ర యించనున్న వ్యాపారులు తప్పనిసరిగా అనుమతులు పొందా లని దుర్గి ఎస్సై ఎల్.సుధీర్ కుమార్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆదివారం విశాలాంధ్రతో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పోలీసు వారి నిబంధనలు ప్రకారం లైసెన్సులు పొందిన వారు మాత్రమే దీపావళి సామాగ్రి అమ్ముకునే అవకాశం ఉందన్నారు. అనుమతులు పొందకుండా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పట్టభద్రుల ఓట్ల నమోదు సహాయ శిబిరాలు ఏర్పాటు

విశాలాంధ్ర– దుగ్గిరాల : రాష్ట్ర విద్యా, ఐటీ, కమ్యూనికే షన్ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఆదివారం దుగ్గిరాల మండల కేంద్రం దుగ్గిరాల గ్రామంలో త్వరలో జరగబోయే గుంటూరు–కృష్ణా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓట్ల ఎన్రోల్మెంట్ సంబంధించిన సహాయక శిబిరాలు స్థానిక శివాలయంసెంటర్, వేర్హౌస్ గోడౌన్, ఖాన్ సామిల్, ఏఎల్ఈసీ చర్చ్ పురవేదిక, జమ్మిచెట్టు వద్ద రాష్ట్ర టీడీపీ నాయకులు గుడూరు వెంకటరావు, గద్దె వాసు ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వల్లూరు నరసింహారావు నేతృత్వంలో ఏర్పాటు చేశారు. ఈ శిబిరాలలో స్థానిక తెలుగుదేశం పార్టీ యువత చురుగ్గా పాల్గొని పెద్దఎత్తున గ్రాడ్యుయేట్ అప్లికేషన్లు పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నక్కా చిరంజీవి, ఎద్దు ప్రసాద్, నన్నేపాగ ప్రభాకర్, పులివర్తి రమేష్, పఠాన్ జున్ను ఖాన్, లియాకత్ ఖాన్, షేక్ ఫిరోజ్, టైలర్ భాష, ఆయూబ్, షేక్ కరీముల్లా, వేదవతి, బలుసుపాటి నరేష్, రవి, లాలానాయక్, ఇంద్రారా బాయి, కంచర్ల గోపాల్, పెర్లి వంశీ, జి.శశి, కాకాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఐవీఎం సురేష్ మాతృమూర్తి విజయమ్మ పుట్టినరోజు వేడుకలు

100 మంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు రూ.లక్షా ఇరవై వేలు విలువ గల నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణి

విశాలాంధ్ర-చల్లపల్లి : విద్యార్థుల ఉన్నతికి, నిరుపేదల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడుతున్న ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ తన మాతృమూర్తి వేములపల్లి విజయమ్మ 70వ పుట్టినరోజు వేడుక (ప్లాటినం జూబ్లీ వేడుకలను) చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఐ వి ఎం హోమ్ లో ఆదివారం నిర్వహించారు. కుమారుని సేవాగుణాన్ని చిన్ననాడే గుర్తించి ప్రోత్సహిస్తూ వస్తున్న విజయ తన 70వ పుట్టినరోజును ఎలాంటి ఆర్భాటాలు లేకుండా నిరుపేదలకు సేవా కార్యక్రమం చేయాలని తన కుమారుడు ఐవీఎం డైరెక్టర్ సురేష్ కు సూచించారు. తన తల్లి మాట ప్రకారం ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఆదివారం చల్లపల్లి మండల పరిధిలోని 100 మంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు ఒక్కొక్కరికి రూ.1,200లు విలువ గల నిత్యావసర సరుకులు, దుప్పట్లను రూ.1,20,000ల వ్యయంతో అందించారు. దీనితోపాటు తన తల్లి సంతృప్తి కోసం 250 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎం ప్రతినిధులు వేములపల్లి రోజా, సోఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

500 మందికి వైద్యసేవలు

విశాలాంధ్ర-చల్లపల్లి : క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో చల్లపల్లి పడమరవీధిలోని శ్రీరామలింగ చౌడేశ్వరీ అమ్మవారి కళ్యాణమండపంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల, ఎల్వి.ప్రసాద్ నేత్రవైద్య విజ్ఞాన సంస్థ - గూడవల్లి శాఖ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించగా శిబిరంలో సుమారు 500 మందికి వైద్యసేవలందించారు. శిబిరాన్ని క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహాయ కార్యదర్శి బి.సుజాత, కోశాధికారి డి.శైలజ, సభ్యులు జి.రష్మి, లీలా, ఎస్.పద్మలు పర్యవేక్షించారు. వైద్యశిబిరానికి శ్రీవిఘ్నేశ్వర వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు యడ్ల నారాయణరావు, మేనేజర్ బళ్లా జయప్రకాష్లు ఏర్పాట్లు చేశారు. పిన్నమనేని సిద్ధార్థ వైద్యకళాశాల వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మాధవ్, డాక్టర్ కృష్ణతేజ రెడ్డి, డాక్టర్ శాంతి, డాక్టర్ వెంకటేశ్వర రెడ్డిలు వైద్యసేవలందించగా, ఉచితంగామందులు పంపిణీ చేశారు. గూడవల్లి ఎల్వి.ప్రసాద్ వైద్యవిజ్ఞాన సంస్థ కో ఆర్డినేటర్ వై.వెంకట్ ఆధ్వర్యంలో వైద్యబృందం 250 మందిని పరీక్షించి 160 మందికి కళ్లజోళ్లు అవసరమనీ, 52మందికి ఐఓఎల్ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి ఉచితంగా కళ్లజోళ్లు అందించటంతోపాటు, ఆపరేషన్లు సైతం ఉచితంగా క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి సహకారంతోనే జరుగుతాయని ఆ సంస్థ ప్రతినిధులు సుజాత, శైలజ, రష్మిలు తెలిపారు. గత కొన్నేళ్లుగా చేనేత కార్మికులు ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటుచేస్తున్నట్లు వారు వివరించారు. మెడికల్ కళాశాల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్లు స్వామి, నవీన్ తదితరులు శిబిరంలో సహకారం అందించారు.

ఘనంగా ఆంధ్ర మర్చంట్స్ అసోసియేషన్ వజ్రోత్సవ వేడుకలు

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : మొగల్రాజపురం సున్నంబట్టిలు సెంటర్ అమ్మ కల్యాణ మండపం నందు ఆంధ్రమోటార్స్ మర్చంట్ అసోసియేషన్ 60 వసంతాల వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గారపాటి విజయకుమార్, తూర్పు నియోజవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, టీడీపీ నేత బొప్పన భవకుమార్ పలువురు ప్రముఖలు పాల్గొన్నారు.. ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ వజ్రోత్సవ వేడుకలు సందర్భంగా సీనియర్ సభ్యులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఘనంగా సత్కారించారు. అనంతరం అసోసియేషన్ సావనీర్ అవిష్కరించారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఆంధ్రా మోటార్స్ మర్చంట్స్ అసోసియేషన్ వజ్రోత్సవాలు సందర్భంగా అసోసియేషన్ యాజమాన్యం, సభ్యులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.. అమ్మలో ఉండే మాధుర్యం ఆంధ్రా మోటార్స్ అసోసియేషన్ సభ్యుల్లో ఉంటుందన్నారు. అమ్మ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్ల నుంచి ఉపయోగకరమైన సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున్న చేశారని వివరించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక ఇబ్బందలుల్లో ఉన్న సమయంలో చాలా మంది ప్రముఖులు వివిధ సంస్థలతో పాటు అమ్మ అసోసియేషన్ సభ్యులు తాము ఉన్నామని స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి పలు గ్రామాలు , ప్రాంతాలను దత్తతు తీసుకుని అభివృద్ధి చేశారని గుర్తు చేసుకున్నారు.. మొగల్ రాజ్ పురం మున్సిపల్ స్కూల్ ను దత్తత తీసుకుని 10 పదేళు నుంచి వినూత్న కార్యక్రమాలు నిర్వహించి స్వంత ఆర్గనైజేషన్ మాదిరిగా ప్రభుత్వ పాఠశాల సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని అమ్మ అసోసియేషన్ సభ్యులను ప్రశంసించారు. పాఠశాలల్లో ఎన్నో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారన్నారు.. అందరికి అందుబాటులో ఉంచేందుకు అమ్మ కల్యాణ మండపానికి ఏర్పాటు చేశారు. తోటివారికి సాయం చేసేందుకు అమ్మ ఆర్గనైజింగ్ ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు.. ప్రభుత్వం నుంచి ఏటువంటి అవసరం ఉన్న ఆంధ్రా మోటార్స్ మర్చంట్స్ అసోసియేషన్ కి తన సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. అనంతరం అమ్మ అసోసియేషన్ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ 60 వజ్రోత్సవ వేడుకులు జరుపుకోవడం అనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ అసోసియేషన్ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరావు ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, కోశాధికారి అన్నే శ్రీనివాసరావు, జి వి సుబ్బారావు, గారపాటి సతీష్ బాబు ,డి. దుర్గా ప్రసాద్ పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఐడిబిఐ బ్యాంక్ లాభాల్లో 39శాతం వృద్ధి

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్): ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం ఆర్థిక ఫలితాలను ఐడిబిఐ బ్యాంక్ ప్రకటించింది. ఈ త్రైమాసికానికి నికర లాభం రూ. 1,868 కోట్లుగా ఉండగా, ఇది ఏడాది నుంచి ఏడాదికి 39 శాతం వృద్ధిని నమోదు చేసింది. నిర్వహణ లాభం 45 శాతం వృద్ధితో రూ. 3,006 కోట్లకు చేరుకుంది. నికర వడ్డీ మార్జిన్ 4.87 శాతం నమోదు కాగా, నికర వడ్డీ ఆదాయం 26 శాతం వృద్ధితో రూ. 3,875 కోట్లకు చేరుకుంది. అదే విధంగా క్యూ2-2024కి 4.22 శాతంతో పోలిస్తే క్యూ2-2025కి డిపాజిట్ ధర 4.66 శాతంగా ఉంది. అదే విధంగా క్యూ2-2024లో రూ. 3,066 కోట్ల నుంచి నికర వడ్డీ ఆదాయం క్యూ2-2025లో 26 శాతం మెరుగుపడి రూ. 3,875 కోట్లకు చేరుకుంది. నికర ఎన్పీఏ నిష్పత్తి సెప్టెంబరు 30, 2023 నాటికి 0.39 శాతం నుంచి సెప్టెంబరు 30, 2024 నాటికి 0.20 శాతానికి మెరుగుపడింది. అలాగే పీసీఆర్ 99.42 శాతం ఏడాది నుంచి ఏడాదికి మెరుగుపడి 32 బీపీఎస్ పాయింట్లకు చేరుకుంది.

డయాలసిస్ పేషెంటుకు రాంకీ ఫౌండేషన్ సాయం

రూ.లక్షన్నర ఆర్థిక సాయం

విశాలాంధ్ర-చల్లపల్లి : కిడ్నీ బాధితుడిని దాతలు ఆదుకోవాలని ఎస్.ఆర్.వై.ఎస్.పీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం చల్లపల్లి మస్జీదు సెంటరులో కిడ్నీ డయాలసిస్ పెషేంట్ అబ్దుల్ సుభానికి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం దాదాపు రూ.పది లక్షలు అవసరం కాగా, రాంకీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవీ రామిరెడ్డి ఆధ్వర్యంలో సీఎస్ఆర్ డిప్యూటీ హెడ్ చాట్రగడ్డ మహేంద్రబాబు చొరవతో రూ.లక్షన్నర ఆర్థిక సహాయం చెక్ అందచేశారు. మాజీ ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివ రావు మాట్లాడుతూ తమ కళాశాల పూర్వ విద్యార్థి అబ్దుల్ సుభాని ఆరోగ్య సమస్య తెలిసిన వెంటనే సుభాని స్నేహితుడు, రాంకీ ఫౌండేషన్ సీఎస్ఆర్ ప్రోగ్రామ్ డిప్యూటీ హెడ్ మహేంద్రబాబు తమ రాంకీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవీ రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయం మంజూరు చేయించటం ప్రశంసనీయమన్నారు. రాంకీ ఫౌండేషన్ సీఎస్ఆర్ ప్రోగ్రామ్ డిప్యూటీ హెడ్ మహేంద్రబాబు మాట్లాడుతూ తమ రాంకీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవీ రామిరెడ్డి ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా విజయవాడ పరిసర ప్రాంతాల్లో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాము చదువుకున్న ఎస్.ఆర్.వై.ఎస్.పీ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, విశ్రాంత ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివరావు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల స్ఫూర్తితో తన చిన్ననాటి స్నేహితుడు సుభానికి ఎదురైన ఆరోగ్య సమస్యను తమ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవీ రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన స్పందించి రూ.లక్షన్నర సహాయాన్ని మంజూరు చేయటం పట్ల ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఎస్.ఆర్.వై.ఎస్.పీ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు గోవిందరాజు అశ్విన్ కుమార్ మాట్లాడుతూ సమాజానికి, పేద విద్యార్థులకు, ప్రతిభావంతులకు సహాయం చేసేందుకు సేవాతత్పరులు సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. తమ పూర్వ విద్యార్థి సుభానికి సహాయం చేసిన రాంకీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవీ రామిరెడ్డికి, సీఎస్ఆర్ ప్రోగ్రామ్ డిప్యూటీ హెడ్ చాట్రగడ్డ మహేంద్రబాబుకు ధన్యవాదములు తెలిపారు. కిడ్నీ మార్పిడి చేయించుకోవాల్సిన అబ్దుల్ సుభాని మాట్లాడుతూ తనకు ఆర్థిక సహాయం చేసిన రాంకీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవీ రామిరెడ్డికి, సీఎస్ఆర్ ప్రోగ్రామ్ హెడ్ చాట్రగడ్డ మహేంద్రలకు ధన్యవాదములు తెలిపాడు. రెండు కిడ్నీలు చెడిపోయిన తాను కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయించుకోవటం కోసం అండగా నిలుస్తున్న దాతలకు ధన్యవాదములు తెలిపాడు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బీడీఆర్ ప్రసాద్, సభ్యులు ఎన్ఎల్ బ్రహ్మేంద్ర, ఎండీ.ఏ.కే.జిలాని, అబ్దుల్ జిలాని, యండూరి చరణ్ పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్ విజయనగరం జిల్లా

-రెండు, మూడు స్థానాలలో గుంటూరు, కృష్ణా జిల్లాలు
-ముగిసిన 68వ స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల సైక్లింగ్ టోర్నమెంట్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన 68వ స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల అండర్ - 14, 17, 19 బాలుర, బాలికల సైక్లింగ్ టోర్నమెంట్‌లో విజయనగరం జిల్లా ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. మూడు విభగాలలో ఆ జిల్లా సైక్లిస్టులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 34 పాయింట్లను సాధించి జిల్లాకు ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సాధించడంలో కృషి చేశారు. అలాగే 31 పాయింట్లతో గుంటూరు జిల్లా జట్టు రెండోస్థానంలో నిలవగా, ఆతిథ్య ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టు 21 పాయింట్లతో మూడోస్థానంలో నిచిలింది. ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఏపీఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ యూనిట్ పర్యవేక్షణలో రెండు రోజులపాటు నున్న జడ్పీ హైస్కూల్ స్థానిక 16వ నంబర్ జాతీయ రహదారిపై సైక్లింగ్ పోటీలను నిర్వహించింది. మొత్తం 13 ఉమ్మడి జిల్లాల నుంచి 300 మంది సైక్లిస్టులు పోటీలలో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఈ పోటీలలో ఆయా విభాగాలలో తొలి రెండు స్థానాలలో నిలిచిన వారు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్) నేషనల్స్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇదిలావుండగా, రెండు రోజులపాటు జరిగిన సైక్లింగ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్‌లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన స్కూల్ గేమ్స్ ఎన్‌టీఆర్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) సైక్లింగ్ కోచ్ వీ కనకారావు ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీలను అందజేశారు. అలాగే అంతకుముందు వ్యక్తిగత అంశాలలో విజేతలుగా నిలిచిన వారికి రిటైర్డ్ రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ (ఖాజీపేట) వేణుగోపాలరావు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు నరెడ్ల సత్యనారాయణరెడ్డి, గుంటక శివ శేషిరెడ్డి (బాబు) మెడల్స్‌ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి కె సుగుణరావు, సైక్లింగ్ టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు టి శ్రీలత, టి విజయ వర్మ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగుల చవితికి పటిష్ట ఏర్పాట్లు

ఈవో దాసరి శ్రీరామ వరప్రసాద్

విశాలాంధ్ర-మోపిదేవి : శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానంలో నవంబరు 5వ తేదీన జరుగనున్న నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. ఆదివారం సాయంత్రం దేవస్థానం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగుల చవితి పర్వదినం పురస్కరించుకుని స్వామివారి దర్శనానికి, పుట్టలో పాలు పోసేందుకు 50 వేల మందికిపైగా భక్తులు విచ్చేస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. తెల్లవారుజామునే రెండున్నర గంటలకు నాగపుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి 3 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు ఈవో తెలిపారు. వేలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకమైన క్యూలైన్లు ఏర్పాటు చేసి ఉచితంగా పులిహోర ప్రసాదం, చిన్న పిల్లలకు పాలు దేవస్థానం ఆధ్వర్యంలో అందించనున్నట్లు తెలిపారు. వికలాంగులు, వృద్ధులకు సత్వరమే దర్శనం కలిగించేలా ప్రత్యేకమైన క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అత్యవసర సేవలు అందించేందుకు నిర్దేశించిన రెండు ప్రదేశాల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించేలా వైద్యఆరోగ్య శాఖ సిబ్బందికి తెలియజేయటం జరిగిందన్నారు. మిథ స్వచ్ఛంద సంస్థల సేవలు, వాహనాల పార్కింగ్ రద్దీ నివారించేందుకు పోలీసు శాఖ సహకారంతో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. ఆయా శాఖల సహకారంతో నాగుల చవితి పర్వదినం విజయవంతం అయ్యేలా భక్తులు, గ్రామసులు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ, వేదపండితులు నౌడూరి విశ్వవాద సుబ్రహ్మణ్య శర్మ, ఆలయ పర్యవేక్షకులు బోప్పన సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి అక్టోబర్ 30 వరకు విజయవాడ నగరంలో దీవాలి విత్ మై భారత్

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, కేంద్రం మై భారత్ డిపార్ట్మెంట్ ఆదేశాల మేరకు మైభారత్ పోర్టల్‌నుప్రారంభించిన ఏడాది పూర్తికావస్తున్నందున ‘ దీవాలి విత్ మై భారత్’ అనే కార్యక్రమంలో చేపడుతున్నట్లు నెహ్రూ కేంద్ర జిల్లా యువ అధికారి ధికారి సుంకర రాము ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీవాలి విత్ మై భారత్, మేరా యువభారత్ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలో ఈనెల 28న కానూరు కొత్త రైతు బజారు వద్ద స్వచ్ఛత కార్యక్రమం, 29న పటమట రైతు బజార్ వద్ద స్వచ్ఛత కార్యక్రమంతో పాటు అదే రోజు పాత గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద వాలంటరీ సర్వీసు 30వ తేదిన మహాత్మా గాంధీ హెల్ సేల్ మార్కెట్ వద్ద స్వచ్ఛభారత్ అలానే గొల్లపూడి ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీనికి స్థానిక యువత ఎన్జీవోస్ పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు లక్ష్మీపతి నగర్ ఆటోనగర్ కార్యాలయం నందు గాని, dyc.vijayawada@gmail.com 9966357021 సంప్రదించాలని సూచించారు.

1.5 లక్షల ఇళ్లకు విద్యుత్ ఇవ్వడానికి ఈఈఎస్ఎల్ ఒప్పందం

విశాలాంధ్ర-విజయవాడ: భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాయింట్ వెంచర్ అయిన ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్), ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్‌హెచ్‌సీఎల్), ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీతో ఒక ముఖ్యమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రాష్ట్రంలో ఇంధన సామర్థ్యాన్ని పెంచేందుకు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్ ఈఈడీసీఓ) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది. ఇందులో ఇతర విభాగాలకు కూడా ఇంధన సామర్థ్య చర్యలను ప్రదర్శించాలని ఈఈఎస్ఎల్, అన్ని రాష్ట్ర శాఖలను సీఎం ఆదేశించారు. ఈ భాగస్వామ్యం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద నిర్మించబడుతున్న 1,50,000 తక్కువ-ఆదాయ గృహాలకు అధిక-సామర్థ్య ఉపకరణాలను అందించడం ద్వారా ఇంధన-పొదుపు ప్రయోజనాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఒప్పందం నిబంధనల ప్రకారం, ప్రతి లక్షిత పీఎంఏవై హోమ్‌లు నాలుగు ఎల్ఈడీ బల్బులు, రెండు బాటెన్ ట్యూబ్‌లైట్‌లు, రెండు 5 స్టార్ బీఎల్డీసీ ఫ్యాన్‌లతో సహా ఇంధన-సమర్థవంతమైన పరిష్కారాలను అందుకుంటాయి. లబ్ధిదారులకు శక్తి వినియోగంలో గణనీయమైన తగ్గింపులను నిర్ధారిస్తుంది. భారతదేశం అంతటా సరసమైన, ఇంధన-సమర్థవంతమైన పరిష్కారాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈఈఎస్ఎల్ సేకరణ పంపిణీపై ముందంజ వేస్తోంది.

సోనీ ఇండియా నుంచి డబ్ల్యుఎఫ్-ఎల్910 వైర్‌లెస్ ఇయర్‌బడ్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): వినూత్న లింక్‌బడ్స్ సిరీస్, డబ్ల్యుఎఫ్-ఎల్910 (లింక్‌బడ్స్ ఓపెన్) వైర్‌లెస్ ఇయర్‌బడ్స్‌కు తాజా జోడింపును విడుదల చేస్తున్నట్లు సోనీ ఇండియా వెల్లడించింది. సౌలభ్యం, కనెక్టివిటీ, అత్యుత్తమ శబ్ద నాణ్యతను కోరుకునే వినియోగదారుల కోసం ఈ ఇయర్‌బడ్‌లు అత్యాధునిక సాంకేతికత, ఆకర్షణీయమమైన డిజైన్‌తో కలిసి లీనమయ్యే సహజమైన ఆడియో అనుభవాన్ని అందిస్తాయి. డబ్ల్యుఎఫ్-ఎల్910 వైర్‌లెస్ ఇయర్‌బడ్‌లు తేలికపాటి, కాంపాక్ట్ డిజైన్, కొత్తగా అభివృద్ధి చేయబడిన ఎయిర్ ఫిట్టింగ్ సపోర్టర్‌లతో జత చేయబడింది. లింక్‌బడ్స్ ఓపెన్ చెవిలో సౌకర్యవంతంగా సరిపోయే రీతిలో ఉండటమే కాకుండా, ఐపీఎక్స్4 వాటర్ రెసిస్టెంట్ రేటింగ్‌కు మద్దతు ఇస్తుంది.

గూడపాడులోకోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం గూడపాడు గ్రామంలోని బీసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కోదండ రామాలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో మంగళ వాయిద్యాలు నడుమ వేదమంత్రాల మధ్యనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, పామర్రు నియోజకవర్గ జనసేన సమన్వయకర్తతాడిశెట్టినరేష్, సర్పంచ్ తాతా ఉగాది లక్ష్మి దంపతులు, పార్టీనాయకులుగుత్తారాజేష్,శీలం బాబురావు, జనసేన పార్టీ మహిళ నేత కాకి ఝాన్సీ లతోపాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ మండలం జొన్నలగడ్డ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం ఆనందోత్సవాల నడుమ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు, 2015-2016 సంవత్రం పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు,తమ జీవితాలకు మార్గదర్శకాలు, ఉన్నతి కి విద్యా బుద్ధులు క్రమశిక్షణ నేర్పిన ఉపాధ్యాయులు సిహెచ్.నాంచార బాబు, అబ్బూరి రాజు, కొర్రపాటి యోహాన్, శేషగిరిరావులను పూల మాలలు జ్ఞాపికలు శాలవాలతో సత్కరించారు.

జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ డిమాండ్

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): ప్రజలకు- ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజ హితంకోసం పని చేసే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో జగనన్న ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు ఇళ్ల స్థలాన్ని కేటాయిస్తూ మంత్రివర్గ సమావేశంలో తీర్మానించడం జరిగిందని పేర్కొన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో ఇంతవరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించే విషయంలో కదలిక లేకపోవడం బాధాకరమని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే పత్రికా రంగంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ప్రజా సంక్షేమం కోసం రేయింబగళ్ళు చేస్తున్న కృషికి కనీస గుర్తింపుగా వారికి ఇళ్ల స్థలాలను కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వ కనీస బాధ్యత అని ఆకుల శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఈ దిశగా వెంటనే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.